SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

RNI APTEL / 2018/76380

జాతీయ తెలుగు దినపత్రిక

CIRCULATED AT ANDHRAPRADESH / TELANGANA AND NEW DELHI | శుక్రవారం 22 డిసెంబర్, 2023 | సంపుటి : 5 / సంచిక : 291 / పేజీలు : 8 / వెల : రూ.2/-



## యాదాద్రి ప్రాజెక్టుపై న్యాయవిచారణకు సీఎం రేవంత్ ఆదేశం

విద్యుత్ రంగంపై న్యాయ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది

ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందం లోపభూయిష్టంగా ఉంది

ఒప్పందాల వెనుక ఉన్న ఉద్దేశాలు బయటకు రావాలి

భద్రాద్రి పవర్ ప్రాజెక్టులో రూ.వేల కోట్ల అవినీతి జరిగింది

భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్రాజెక్టులపై న్యాయ విచారణ జరిపిస్తాం

వ్యవసాయ విద్యుత్ అనేది ప్రజల సెంటిమెంట్...

ఇండియా బుల్స్ కంపెనీకి లాభం చేకూర్చి రాష్ట్రాన్ని ముంచేశారు

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

**యాదాద్రి పవర్ ప్రాజెక్టు సహా ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందం, భద్రాద్రి ప్రాజెక్టులో కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడకంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి న్యాయ విచారణకు ఆదేశించారు.**

**హైదరాబాద్:** విద్యుత్ రంగంపై న్యాయ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. యాదాద్రి ప్రాజెక్టుకు సంబంధించి తనపై వస్తున్న ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు సీఎం చెప్పారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. యాదాద్రి పవర్ ప్రాజెక్టు సహా ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్

..2వ పేజీలో

# ‘అవి కేవలం ఆరోపణలే’!

## భారత్‌లో వివక్షపై ప్రధాని మోదీ స్పందన

కొన్ని మైనార్టీ వర్గాలు తమ జీవనానికి భారత్ సురక్షితమైన దేశంగా భావించి ఇక్కడే స్థిరపడ్డాయి

- భారతీయ సమాజం ఏ మతం, మైనార్టీ వర్గంపై వివక్ష చూపటం లేదు..
- వివిధ రకాల వేదికలపై విమర్శకులు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడిస్తారు
- భారత్‌లో ప్రజాస్వామ్యం బలహీనంగా ఉందన్న విమర్శలను ప్రధాని తోసిపుచ్చారు
- దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు భాజపా కట్టుబడి ఉంది
- గత దశాబ్ద కాలంలో భారత్ అభివృద్ధి పథంలో సాగిందనే విశ్వాసం ప్రజల్లో నెలకొంది
- గాజాకు అవసరమైన మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉంది
- గాజాలో నెలకొన్న పరిస్థితులపై ఇరు దేశాల నాయకులతో తరచుగా చర్చిస్తూనే ఉన్నాం
- ఆ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు భారత్ తన వంతు కృషి చేసేందుకు సిద్ధంగా ఉంది
- పాలస్తీనా విషయంలో భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదు.. : భారత ప్రధాని మోదీ



**భారత్‌లో కొన్ని వర్గాలపై వివక్ష చూపుతున్నారనే వాదనను ప్రధాని మోదీ తోసిపుచ్చారు. అవి కేవలం ఆరోపణలు మాత్రమేనని అన్నారు.**

**ఢిల్లీ:** భారత్‌లో కొన్ని వర్గాలపై వివక్ష చూపుతున్నారనే వాదనను ప్రధాని మోదీ తోసిపుచ్చారు. ఈ మేరకు ఆంగ్ల పత్రిక ‘ఫైనాన్షియల్ టైమ్స్’కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యలు చేశారు. భారత్‌లోని మైనార్టీ వర్గాలపై వివక్ష గురించి అడిగిన ప్రశ్నకు మోదీ సమాధానమిచ్చారు. భారత జనాభాలో అతి తక్కువ శాతం ఉన్న పార్శీ ప్రజల ఆర్థిక ప్రగతిని ఉదహరించారు. అలాగే, కొన్ని మైనార్టీ వర్గాలు తమ జీవనానికి భారత్ సురక్షితమైన దేశంగా భావించి ఇక్కడే స్థిరపడ్డాయన్నారు. భారతీయ సమాజం ఏ మతం, మైనార్టీ వర్గంపై వివక్ష చూపటం లేదని స్పష్టం చేశారు. భారత్‌లో మైనార్టీలను అణిచివేస్తున్నారన్న విమర్శలపై కూడా ప్రధాని మోదీ స్పందించారు. వివిధ రకాల వేదికలపై విమర్శకులు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడిస్తారు. అలాంటప్పుడు ఆరోపణలకు సమాధానం చెప్పి.. వాటిని ఖండించే హక్కు కూడా అవతలి పక్షానికి ఉంటుందని ప్రధాని గుర్తుచేశారు. భారత్‌లో ప్రజాస్వామ్యం బలహీనంగా ఉందన్న విమర్శలను ప్రధాని తోసిపుచ్చారు. అలాంటి ఆరోపణలు చేయడం అంటే.. ప్రజాస్వామ్య విలువలపై పౌరులకున్న నిబద్ధతను చులకన చేసినట్లే అని అన్నారు. అదే విధంగా దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు భాజపా కట్టుబడి ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో భారత్ అభివృద్ధి పథంలో సాగిందనే విశ్వాసం ప్రజల్లో నెలకొందని ప్రధాని తెలిపారు. ఇజ్రాయెల్‌తో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తూనే.. గాజాకు అవసరమైన మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు. “ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం కారణంగా గాజాలో నెలకొన్న పరిస్థితులపై ఇరు దేశాల నాయకులతో తరచుగా చర్చిస్తూనే ఉన్నాం. ఆ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు భారత్ తన వంతు కృషి చేసేందుకు సిద్ధంగా ఉంది” అని ప్రధాని మోదీ తెలిపారు. పాలస్తీనా విషయంలో భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదని ఆయన పునరుద్ఘాటించారు.

## అలజడి ఘటన.. పార్లమెంట్ భద్రతపై కేంద్రం కీలక నిర్ణయం..

**పార్లమెంట్ భవన భద్రత బాధ్యతలను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు అప్పగించాలి**

**ఢిల్లీ:** ఇటీవల లోక్‌సభలోకి దుండగులు ప్రవేశించి రంగుల పొగతో సృష్టించిన అలజడితో యావత్ దేశం ఉలిక్కిపడింది. ఈ ఘటనతో పార్లమెంట్ భద్రతపై అనేక సందేహాలు తలెత్తాయి. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

- పార్లమెంట్ భవన సముదాయంలో సర్వే చేపట్టాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు
- ప్రస్తుతం పార్లమెంట్ వద్ద భద్రతను పర్యవేక్షిస్తున్న పార్లమెంట్ సెక్యూరిటీ సర్వీస్
- సీఐఎస్ఎఫ్ అనేది.. కేంద్ర సాయుధ పోలీసు దళం...
- అప్రమత్తమైన భద్రతా బలగాలు వారందరినీ అదుపులోకి తీసుకున్నాయి
- ఈ ఘటనపై ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది

2లో



## మన విద్యార్థులు ప్రపంచంతో... పోటీపడాలి

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం అడవి తల్లి బిడ్డల మధ్య గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నాం... మన రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది... 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌ల పంపిణీ ..10 రోజుల పాటు చేస్తాం... ప్రతీ ఎమ్మెల్యే ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు... మీ మేనమామగా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చా..

- రూ.620 కోట్లతో 4 లక్షల 34 వేల 185 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు
- 55 నెలలుగా ప్రతీ అడుగు విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా పడింది
- పిల్లలకు అవసరమైన బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు
- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చరిత్రలో నిలిచిపోతుంది
- ట్యాబ్‌లలో చదువుకు సంబంధించిన అంశాలే ఉంటాయి
- తల్లిదండ్రులకు ఎలాంటి భయాలు అవసరం లేదు
- ట్యాబ్‌లలో సమస్య తలెత్తితే ప్రభుత్వమే రిపేర్ చేయిస్తుంది
- రిపేర్ కాకుంటే కొత్త ట్యాబ్ అందజేస్తాం
- ప్రతీ క్లాస్ రూమ్‌ను అత్యుత్తమ ప్రమాణాలతో తీర్చిదిద్దాం
- మేం అందిస్తున్న ట్యాబ్ మార్కెట్ విలువ రూ.17,500
- రూ.15,500 విలువైన బైజూస్ కంటెంట్‌ను ఉచితంగా ఇస్తున్నాం
- ట్యాబ్‌ల పంపిణీతో ప్రతీ విద్యార్థికీ రూ.33వేల లబ్ధి
- మన పిల్లలు ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఎదగాలి
- ప్రతీ తరగతి గదిని డిజిటలైజ్ చేస్తున్నాం
- ట్యాబ్‌తో పిల్లలకు చదువు సులభతరమవుతుంది
- మన పిల్లలు ప్రపంచంలోనే దిబెస్ట్‌గా ఉండాలనేదే నా ఆకాంక్ష
- వైఎస్సార్ అమ్మ ఒడి విద్యార్థుల తల్లిదండ్రులకు ఓ వరం
- పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాం
- పిల్లలకు ఇచ్చే ఈ ట్యాబ్ వారికి ట్యూటర్‌గా ఉంటుంది
- టోఫెల్ పరీక్షకు కూడా మన పిల్లలను తీర్చిదిద్దాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి





**అల్లూరి జిల్లా:** విద్యార్థులకు మంచి చేస్తుంటే విష ప్రచారం చేస్తున్నారని, విద్యార్థులకు చెడు చేస్తున్నామంటూ తప్పుడు రాతలు రాశారంటూ ఎల్లో మీడియాపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. “గిట్టని వాళ్లు జగన్ దుబారా చేస్తున్నాడంటూ మాట్లాడుతున్నారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు ఈ స్థాయిలో ఖర్చుచేయలేదు. ఖర్చు చేసే ప్రతీ రూపాయి భావితరాల కోసమే” అని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎనిమిదో తరగతి విద్యార్థులకు వరుసగా రెండో ఏడాది కూడా రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్స్ పంపిణీ చేపట్టింది. పేదింటి పిల్లలు అంతర్జాతీయ వేదికపై తమ సత్తాచాటాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం మేరకు రూ.620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ గల 4,34,185 ట్యాబ్స్‌ను 9,424 పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయనుంది. అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతపల్లి నుంచి సీఎం జగన్.. గురువారం ఈ పంపిణీని ప్రారంభించారు. “పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు మాత్రమే. విద్యార్థులకు మంచి చేస్తుంటే విష ప్రచారం చేస్తున్నారు. విద్యార్థులకు చెడు చేస్తున్నామంటూ తప్పుడు రాతలు రాశారు. పేద విద్యార్థులపై విషం కక్కొద్దని చెబుతున్నా. దిగజారుడు రాతలు రాయొద్దని

2లో

## ఏపీలో దొంగ ఓట్లపై... చర్యలు తీసుకోండి

- “కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఏపీలో ఎక్కడా అమలు కావడం లేదు
- ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడం ఈసీ ప్రధాన విధి...
- కానీ, రాష్ట్రంలో ఆ విధమైన పరిస్థితి కనిపించడం లేదు..
- ఈసీ ఇచ్చిన ఆదేశాలను డీఆర్‌వోలు, సిబ్బంది పరిగణనలోకి తీసుకోవడం లేదు
- ఒత్తిళ్లకు లొంగి జాబితాలో మార్పులు చేస్తున్నారు..
- ఏపీలో ఎన్నికల అక్రమాలను నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- వెంటనే స్థానికులతో సంబంధం లేని అధికారుల పర్యవేక్షణ చేయాలి
- సుమారు 10 లక్షల ఫిర్యాదులు చేసినా.. వాటిని పట్టించుకోలేదు..
- పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి
- పార్లమెంట్‌లో తెదేపా ఎంపీ గల్లా జయదేవ్

**ఆంధ్రప్రదేశ్ ఓటర్ల జాబితాలో అక్రమాలు, దొంగ ఓట్ల వ్యవహారంపై పార్లమెంట్‌లో తెదేపా ఎంపీ గల్లా జయదేవ్ గళం విప్పారు.**



**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ ఓటర్ల జాబితాలో అక్రమాలు, దొంగ ఓట్ల వ్యవహారంపై పార్లమెంట్‌లో తెదేపా ఎంపీ గల్లా జయదేవ్ గళం విప్పారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం, విధివిధానాల బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడా రు. “కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఏపీలో ఎక్కడా సరిగ్గా అమలు కావడం లేదు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడం ఈసీ ప్రధాన విధి. కానీ, రాష్ట్రంలో ఆ విధమైన పరిస్థితి కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించే విషయంలో ఈసీ ఇచ్చిన ఆదేశాలను డీఆర్‌వోలు, స్థానిక సిబ్బంది

..2లో..

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక



# అలజడి ఘటన.. పార్లమెంట్ భద్రతపై కేంద్రం కీలక నిర్ణయం..!

**(మొదటిపేజి తరువాయి)** తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై పార్లమెంట్ భవన సముదాయంలో సమగ్ర భద్రత బాధ్యతలను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు అప్పగించాలని కేంద్రం నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలు గురువారం వెల్లడించాయి. పార్లమెంట్ భవన సముదాయంలో సర్వే చేపట్టాలని కేంద్ర హోంశాఖ బుధవారం ఆదేశించినట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ సర్వే అనంతరం పార్లమెంట్ ప్రాంగణంలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించనున్నట్లు తెలుస్తోంది. సీఐఎస్ఎఫ్‌కు చెందిన గవర్నమెంట్ బిల్డింగ్ సెక్యూరిటీ యూనిట్ నిపుణులు, ఫైర్ యూనిట్ సభ్యులు ప్రస్తుత పార్లమెంట్ భద్రతా బృందాలతో కలిసి ఈ వారాంతంలో సర్వే చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ అనంతరం.. పాత, కొత్త పార్లమెంట్ కాంప్లెక్స్‌లు, వాటి అనుబంధ భవనాలు అన్నింటినీ సీఐఎస్ఎఫ్ భద్రత కిందకు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. దీని కిందే ప్రస్తుతం పార్లమెంట్ వద్ద భద్రతను పర్యవేక్షిస్తున్న పార్లమెంట్ సెక్యూరిటీ సర్వీస్, ఢిల్లీ పోలీసు, సీఆర్పీఎఫ్‌కు చెందిన పార్లమెంట్ డ్యూటీ గ్రూప్ బృందాలు



కూడా పనిచేయనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. సీఐఎస్ఎఫ్ అనేది.. కేంద్ర సాయుధ పోలీసు దళం. ప్రస్తుతం ఈ దళం ఢిల్లీలోని పలు కేంద్ర మంత్రిత్వ శాఖల భవనాలతో పాటు అణు, ఏరోస్పేస్ డొమైన్, సివిల్ ఎయిర్‌పోర్టులు, ఢిల్లీ మెట్రో వద్ద భద్రత కల్పిస్తోంది. డిసెంబరు 13న పార్లమెంట్‌లో చోటుచేసుకున్న భద్రతా వైఫల్యం ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. లోక్‌సభలో జీరో అవర్ జరుగుతుండగా.. ఇద్దరు దుండగులు విజిటర్స్ గ్యాలరీలో నుంచి సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వెదజల్లారు. అదే సమయంలో పార్లమెంట్ భవనం వెలుపల ఇద్దరు వ్యక్తులు స్మోక్ క్యానిస్టర్లతో ఆందోళన చేశారు. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు వారందరినీ అదుపులోకి తీసుకున్నాయి. ఈ ఘటనపై ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది.

## ఏపీలో దొంగ ఓట్లపై చర్యలు తీసుకోండి

**(మొదటిపేజి తరువాయి)** ఏమాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఒత్తిళ్లకు లొంగి జాబితాలో మార్పులు చేస్తున్నారు. ఇదే విషయంపై తెదేపా అధినేత చంద్రబాబు నేతృత్వంలో నేతలు ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు కూడా చేశారు. ఓటర్ల జాబితా నుంచి తెదేపా సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లు తొలగిస్తున్నారనే ఫిర్యాదులో ఆధారాలతో వివరించారు. ఏపీలో ఎన్నికల అక్రమాలను నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వెంటనే స్థానికులతో సంబంధం లేని అధికారుల పర్యవేక్షణలో ఓటర్ల జాబితా రూపొందించడంపై దృష్టి సారించాలి. ఓటర్ల జాబితాలో లోపాలు ఉన్నాయంటే.. కింది స్థాయి అధికారులపైకి ఉన్నతాధికారులు నెపం నెట్టేస్తున్నారు. సుమారు 10 లక్షల ఫిర్యాదులు చేసినా.. వాటిని పట్టించుకోలేదు. తుది ముసాయిదా జాబితా విడుదల చేసిన సందర్భంలో 13 లక్షలకు పైగా దొంగ ఓట్లు ఉన్నాయని గుర్తించినట్లు ఎన్నికల సంఘం అధికారులు చెప్పారు. దొంగ ఓట్లు ఉన్నాయని అధికారికంగా ప్రకటించిన తర్వాత కూడా.. అందుకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు ఎందుకు ఆలోచిస్తున్నారు? ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలి. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించే విధంగా చర్యలు చేపట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి" అని ఎంపీ గల్లా జయదేవ్ కోరారు.

### యాదాద్రి ప్రాజెక్టుపై న్యాయవిచారణకు సీఎం రేవంత్ ఆదేశం

**(మొదటిపేజి తరువాయి)** ఒప్పందం, భద్రాద్రి ప్రాజెక్టులో కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడకంపై న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. "ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందం లోపభూయిష్టంగా ఉంది. ఒప్పందాల వెనుక ఉన్న ఉద్దేశాలు బయటకు రావాలి. టెండర్లు లేకుండా ఒప్పందం చేసుకున్నారు. దీనిపై ఆనాడే మేం పోరాటం చేస్తే.. మార్షల్స్‌తో మమ్మల్ని సభ నుంచి బయటకు పంపారు. ఛత్తీస్‌గఢ్ ఒప్పందంపై ఓ అధికారి నిజాలు చెబితే ఆ ఉద్యోగి హోదా తగ్గించి మారుమూల ప్రాంతాలకు పంపారు. ఛత్తీస్‌గఢ్‌తో 1000 మెగావాట్ల ఒప్పందం చేసుకోగా.. దీనివల్ల ప్రభుత్వంపై రూ.1362కోట్ల భారం పడింది. భద్రాద్రి పవర్ ప్రాజెక్టులో రూ.వేల కోట్ల అవినీతి జరిగింది. భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్రాజెక్టులపై న్యాయ విచారణ జరిపిస్తాం. వ్యవసాయ విద్యుత్ అనేది ప్రజల సెంటిమెంట్. దీని ఆధారంగా ఒప్పందాలు చేసుకున్నారు. వాటితో ఇండియా బుల్స్ కంపెనీకి లాభం చేకూర్చి రాష్ట్రాన్ని ముంచేశారు" అని రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. 24 గంటల విద్యుత్‌పై అఖిల పక్షంతో నిజనిర్ధారణ కమిటీ వేస్తామని చెప్పారు. యాదాద్రి ప్రాజెక్టు ప్రారంభించి 8 ఏళ్లయినా పూర్తికాలేదని రేవంత్ గత ప్రభుత్వాన్ని విమర్శించారు.

## సీఎం జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన
# మహేష్ బాబు, నాగార్జున

ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు నేడు. జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు, కార్యకర్తలు, రాజకీయ ప్రముఖులు, పలువురు సినీ సెలబ్రెటీలు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా సూపర్ స్టార్ మహేష్ బాబు జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ లో ఓ పోస్ట్



ను షేర్ చేశారు. బర్త్ డే విషెస్ తెలుపుతూ.. ఈ ఏడాది మీరు మరిన్ని విజయాలు సాధించాలని.. నిండు ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు మహేష్ బాబు తన ట్విట్టర్ లో రాసుకొచ్చారు. మహేష్ బాబు జగన్ కు బర్త్ డే విషెస్ తెలుపడంతో ఇద్దరి అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు . మహేష్ బాబు ట్వీట్ చేస్తూ.." గౌరవనీయులైన ముఖ్యమంత్రి వైస్ జగన్ గారికి జన్మదిన శుభాకాంక్షలు. ఈఏడాది మీకు ఆనందం, విజయం అలాగే మంచి ఆరోగ్యంకలగాలని కోరుకుంటున్నా!" అని రాసుకొచ్చారు. మరో వైపు కింగ్ నాగార్జున కూడా జగన్ కు బర్త్ డే విషెస్ తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ద డే, మీరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, శ్రేయస్సుతో జీవించాలని కోరుకుంటున్నాను" అని నాగార్జున ట్వీట్ చేశారు.

# మన విద్యార్థులు ప్రపంచంతో పోటీపడాలి

**(మొదటిపేజి తరువాయి)** చెబుతున్నా. పేద పిల్లల చేతిలో ట్యాబ్‌లు ఉంటే చెడిపోతారంట. పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో చదవద్దా?. పేద పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదివితే తెలుగు అంతరించుకుపోతుందట. పేదలకు మంచి చేస్తుంటే మీకెందుకు ఈ కడుపుమంట. పేదల పిల్లలకు మంచి చేస్తుంటే కొందరు ఏడుస్తున్నారు. ఇటువంటి దిక్కుమాలిన రాజకీయాలతో యుద్ధం చేస్తున్నాం" అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు.

**సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే ఆయన మాటల్లోనే..** నాకు కొండంత అండగా నిలబడే అడవితల్లి బిడ్డ మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉంది నా పుట్టినరోజున ఈకార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉంది చిక్కటి చిరునవ్వుల మధ్య, ప్రేమానురాగాల మధ్య, ఆప్యాయతల మధ్య జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పిల్లలే మన వెలుగులు, వీరే మన భవిష్యత్తు మన రాష్ట్ర భవిష్యత్తు, వారసులు ఈ పిల్లలే... ప్రపంచంతో పోటీపడే పరిస్థితులు ఉండాలి, అందులో మన పిల్లలు గెలవాలి. దీన్నే కోరుకుంటూ ఈ 55 నెలల్లో మన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసింది. వరుసగా రెండో ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లోని 8వ తరగతి పిల్లలకు ట్యాబులు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం.. 10 రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. ప్రతి ఎమ్మెల్యే ప్రతి మండలంలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 8వ తరగతి పిల్లలకు ట్యాబులిచ్చే కార్యక్రమం జరుగుతుంది. పిల్లల మేనమామగా మమకారంతో పేదరికం సంకెళ్లు తెంచేందుకు తీసుకు వస్తున్న అనేక గొప్ప మార్పుల్లో ఈ ట్యాబులు ఇచ్చే కార్యక్రమం ఒకటి... 4.35 లక్షల మంది పిల్లలకు ట్యాబులను పంపిణీచేస్తున్నాం.. డిజిటల్ విప్లవంలో భాగంగా గతేడాది కూడా నా పుట్టినరోజునే 686 కోట్లతో 5.18లక్షల ట్యాబులను విద్యార్థులకు, చదువులు చెప్తున్న టీచర్లకు పంపిణీచేశాం... ట్యాబుల్లో బైజూస్ కంటెంట్‌ను పెట్టాం. ఆఫ్ లైన్లోకూడా పనిచేసేలా పెట్టాం.. ప్రతి పిల్లాడికీ పాఠాలన్నీ సులభంగా, పూర్తిగా అర్థమయ్యేలా పాఠ్యాంశాలు వీడియో రూపంలో పెట్టాం.. ట్యాబుల్లో ఏదైనా సమస్యవస్తే మీ హెడ్ మాస్టర్‌కు ఇచ్చినా, గ్రామ సచివాలయాల్లో ఇచ్చినా వారంరోజుల్లో రిపేరు చేసి ఇవ్వడం జరుగుతుంది.. రిపేరు చేయలేకపోతే ఇంకో ట్యాబు పిల్లల చేతుల్లో పెట్టడం జరుగుతుంది. ఎండీఎం సాఫ్ట్‌వేర్‌తో ట్యాబులను నియంత్రించడం జరుగుతుంది. పిల్లలు పాఠాలు, లెర్నింగ్‌కు సంబంధించిన అంశాలు మాత్రమే చూడగలుగుతారు. పిల్లలు ఏంచేస్తున్నారన్నదానిపై తల్లిదండ్రులకు, టీచర్లకు తెలుస్తుంది. ట్యాబుల వినియోగం వల్ల ఎలాంటి ఆందోళనలు, భయాలు అవసరం లేదు. పిల్లలకు మంచి బోధన అందించే ఉపకరణాలు ఇవి... పిల్లల చేతుల్లో పెట్టే ఈ ట్యాబు మార్కెట్ విలువ రూ.17,500... దీంతోపాటు శ్రీమంతుల పిల్లలు మాత్రమే కొనుక్కునే రూ.16వేల విలువైన బైజూస్ కంటెంట్‌ను ఉచితంగా ట్యాబుల్లోకి డౌన్లోడ్ చేసి అందిస్తున్నాం.. కంటెంట్‌తో విలువతో కలుపుకుని అక్షరాల రూ.33వేలు అవుతుంది.. ఇంత ఖర్చుచేసి పిల్లల చేతుల్లో ట్యాబులు పెడుతున్నాం... ప్రపంచంలోనే మన పిల్లలు నంబర్ ఒన్‌గా నిలవాలని వాళ్ల మేనమామగా ఇవన్నీ చేస్తున్నాం.. మరోవైపు ప్రతి స్కూళ్లో కూడా 6వ తరగతిపైబడ్డ తరగతిగదుల్లో డిజిటలైజేషన్ చేశాం.. ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్స్ ఏర్పాటు చేస్తున్నాం.. నాడు – నేడు మొదటిదశలో పనులు పూర్తిచేసుకున్న స్కూళ్లలో 6వ తరగతి ఆ పైన ఉన్న తరగతుల్లో ఇప్పటికే 30,213 క్లాస్ రూమ్స్‌లో ఐఎఫ్‌పీలు పెట్టాం... 1 నుంచి 5వ తరగతి గదుల్లో కూడా ఇంగ్లిషు ల్యాబ్స్ పెట్టి స్మార్ట్ టీవీలు 10,035 పెట్టాం.. దీనికోసం మొదటి దశలో రూ.427 కోట్లు ఖర్చుచేశాం.. రెండోదశ నాడు – నేడు పనులు పూర్తిచేసుకున్న మిగిలిన స్కూళ్లలో కూడా తరగతిగదులు డిజిటలైజేషన్ చేస్తాం.. మరో 31వేలకుపైగా క్లాసు రూమ్స్‌లో ఐఎఫ్‌పీలు పెడతాం... 62,097 తరగతి గదుల్లో పూర్తిగా డిజిటలైజేషన్ చేస్తాం.. ఐఎఫ్‌పీలు బిగించడమే కాకుండా, వీటిలో ఎస్‌డీ కార్డులు, ఆండ్రాయిడ్ బాక్సులు పెడుతున్నాం... బైజూస్ కంటెంట్‌కూడా అప్‌లోడ్ చేశాం.. దీంతో ఈ కంటెంట్‌ను క్లాస్‌రూమ్స్‌లో నేర్చుకోవచ్చు, ట్యాబుల్లో కూడా అవే పాఠాలు ఉంటాయి... పిల్లలకు కన్ఫ్యూజన్ అనేది ఉండదు... పాఠాలు వింటున్నప్పుడు, చూస్తున్నప్పుడు పిల్లలకు సందేహాలు ఉంటే.. వాటిని తీర్చుకోవడానికి ఈ సారి పిల్లలకు ఇచ్చే ట్యాబుల్లో దీనికి సంబంధించి యాప్‌నుకూడా డౌన్లోడ్ చేసి ఉంచాం.. ఏ సందేహాన్ని టైప్‌చేసినా, లేదా చెప్పినా.. వెంటనే క్లియర్ అవుతాయి.. సందేహాలను నివృత్తిచేయడానికి డైటెల్డ్‌గా చెప్పడం జరుగుతుంది... ఇంతలా పిల్లల గురించి వాళ్ల మేనమామ ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్‌నుకూడా తీసుకువస్తున్నాం.. రాబోయే కాలంలో పిల్లలు మరింత అభివృద్ధి చెందేలా, విదేశీ భాషలను నేర్చుకునేలా ఒక యాప్‌ను కూడా డౌన్లోడ్ చేశాం.. ఈ ట్యాబ్ నిరంతరం ట్యూటర్‌గా పిల్లలకు తోడుగా ఉంటుంది. మన రాష్ట్రంపిల్లలు ప్రపంచంలో బెస్ట్‌గా ఉండాలి.. దానికోసమే ఈ ప్రయత్నాలన్నీ... ప్రాథమిక స్థాయి నుంచే అంటే 3 వ తరగతి నుంచే తర్ఫీదు ఇస్తున్నాం.. టోఫెల్ నిర్వహణా సంస్థ ఈటీఎస్‌తో ఒప్పందం చేసుకున్నాం.. ఒక పీరియడ్‌లో కూడా టోఫెల్‌పై శిక్షణ ఇస్తున్నాం.. ఇవ్వాల్టి పరిస్థితులు మరో 15–20 సంవత్సరాల తర్వాత మారిపోతాయి.. మనంకూడా దీనికి అగుణంగా అడుగులు వేయాలి.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పిల్లలనే ప్రిపేర్ చేస్తున్నాం. 8వ తరగతి నుంచి ఫ్యూచర్ స్కిల్స్‌ను నేర్పిస్తున్నాం.. పోటీ ప్రపంచంలో గట్టిగా నిలబడేలా మంచి సంకల్పంతో ఫ్యూచర్ స్కిల్స్ సబ్జెక్టును తీసుకువస్తున్నాం.. సంబంధిత ట్యూటర్ల నియామకంకూడా వేగంగా అడుగులు పడుతున్నాయి.. భవిష్యత్తు ప్రపంచంలో మన పిల్లలు నిలబడేలా ఉంచేందుకు ఐబీ సిలబస్‌ను రాబోయే రోజుల్లో తీసుకువస్తున్నాం.. నేరుగా విదేశీ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందేలా ఈ సిలబస్‌ను తీసుకువస్తున్నాం... దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా సులభంగా ఉద్యోగావకాశాలు పొందుతారు... దీనికోసం ఐబీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది... పాఠ్యప్రణాళికలో మార్పులు తీసుకు వస్తూ సంయుక్త సర్టిఫికెషన్ తీసుకువచ్చేలా మార్పులు:. గతంలో మన స్కూళ్లు ఎలా ఉండేవి.. ఈ 55 నెలల కాలంలో మన స్కూళ్లు ఎలా ఉన్నాయో చూడాలని కోరుతున్నాం.. ప్రయివేటు స్కూళ్లన్నీకూడా ప్రభుత్వ స్కూళ్లతో పోటీపడే పరిస్థితి వచ్చింది.. జగన్ దుబారాగా డబ్బులు ఖర్చుచేస్తున్నారని గిట్టని వారు అంటున్నారు.. మేం చేసే ప్రతి పైసాకూడా మానవవనరుల అభివృద్ధికోసం పెడుతున్నాం.. రేపటి భవిష్యత్తుమీద ప్రతి పైసాకూడా పెడుతున్నాం.. పిల్లలు అందరికీ కూడా ఇవ్వగలిగే ఆస్తి చదువులు మాత్రమే .. అప్పుడే పేదల తలరాతలు మారుతాయి.. మార్పులు తీసుకువస్తున్న మన ప్రభుత్వంమీద బురదజల్లుతున్నారు.. పేదరికం నుంచి ప్రజలను బయటకు తీసుకురావాలని ఆరాటపడుతున్నామని తెలిపారు. నేను బటన్ నొక్కాను, 2.44లక్షలకోట్లు నేరుగా కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు పోతున్నాయి.. ఎక్కడా లంచాలు లేవు, ఎక్కడా వివక్ష లేదు ... గతంలో పరిపాలన చేసిన వాళ్లు మీ బిడ్డలా ఎందుకు చేయలేకపోయారు... అప్పులు గురించి విమర్శలు చేస్తున్నారు.. అప్పుల్లో పెరుగుదల అప్పటికన్నా.. ఈ ప్రభుత్వంలో తక్కువే.. మరి చంద్రబాబు హయాంలో ఇలాంటి కార్యక్రమాలు ఎందుకు చేయలేకపోయాడు... గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలతో మొదలు పెట్టి, ఇసుక, మద్యం, స్కిల్ స్కాం, ఫైబర్ గ్రిడ్ ఏది ముట్టుకున్నా కూడా దోచుకోవడం, పంచుకోవడం, తినుకోవడమే.. ఆ రోజు ఎందుకు జరగలేదు, ఈ ప్రభుత్వంలో ఇన్ని కార్యక్రమాలు ఎందుకు జరుగుతున్నాయో ప్రజలంతా ఆలోచన చేయాలి... ఎవరైతే మీకు మంచిచేశారో.. వారిని గుర్తుపెట్టుకోండి... మీ కళ్లలోకి చూసి చెప్పగలుగుతున్నాను.. మీకు మంచి జరిగితే. మీ బిడ్డకు మీరు తోడుగా నిలబడాలని కోరుతున్నాను... నేను నమ్ముకున్నది పైన ఉన్న దేవుడ్ని, కింద ఉన్న మిమ్మల్ని మాత్రమే నమ్ముకున్నా... మీకు మంచి జరిగిందా? లేదా? అన్నదే కొలమానంగా తీసుకోండి... మళ్లీ మోసం చేసేందుకు వీళ్లంతా బయల్దేరారు.. ప్రతి ఇంటికీ కేజీ బంగారం, ఒక బెంజికారు ఇస్తానంటున్నారు... మోసపోవద్దని ప్రజలను కోరుతున్నాను..

## నష్టాల్లో మొదలై.. లాభాల్లో ముగిశాయ్

**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 359, నిఫ్టీ 105 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి.**

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు, గరిష్ఠాల వద్ద మదుపరులు అమ్మకాలకు దిగడంతో గురువారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. హెచ్‌డీ ఎఫ్‌సీ, రిలయన్స్ వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. సెన్సెక్స్ 350కి పైగా షేర్లతో లాభాల్లో ముగియగా.. నిఫ్టీ 21,250 పాయింట్ల ఎగువన ముగిసింది. సెన్సెక్స్




ఉదయం 69,920.89 వద్ద భారీ నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభాల్లోకి వచ్చింది. ఆపై రోజంతా లాభాల్లో కదలాడింది. ఇంట్రాడేలో 69,920.39 – 70,930.69 మధ్య కదలాడిన సూచీ.. కనిష్ఠాల నుంచి ఏకంగా వెయ్యి పాయింట్ల మేర లాభపడింది. చివరికి 358.79 పాయింట్ల లాభంతో 70,865.10 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 104.90 పాయింట్లు లాభపడి 21,255.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.27గా ఉంది. సెన్సెక్స్ 30లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్టీపీసీ షేర్లు రాణించాయి. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. ఆసియా షేర్లలో కొన్ని లాభాల్లో మరికొన్ని నష్టాల్లో ముగిశాయి. యూరప్ మార్కెట్లు నష్టాల్లో ట్రేడింగ్‌ను ఆరంభించాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 79.92 డాలర్లు, బంగారం ఔన్సు 2046 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. సోనీతో విలీనం విషయంలో గడువు పొడిగింపు లభించే అవకాశం ఉండడంతో జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్లు 4 శాతం మేర లాభపడ్డాయి. ఎన్ఎస్ఈలో రూ.12 పెరిగి రూ.264.00 వద్ద షేర్లు ముగిశాయి. వరుణ్ బేవరేజస్ జూమ్: పెప్సికో ఇండియా ఫ్రాంచైజీ వరుణ్ బేవరేజెస్ షేర్లు మెరిశాయి. దక్షిణాఫ్రికాకు చెందిన ది బేవరేజెస్ కంపెనీని కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో కంపెనీ షేర్లు రాణించాయి. గురువారం కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈలో 3.56% మేర రాణించి రూ.1298 వద్ద ముగిశాయి. అశోక్ లేల్యాండ్‌కు భారీ ఆర్డర్: కమర్షియల్ వాణిజ్య వాహనాల తయారీ సంస్థ అశోక్ లేల్యాండ్‌కు తమిళనాడు రోడ్డు రవాణా సంస్థ నుంచి 552 బస్సుల సరఫరాకు ఆర్డర్ వచ్చింది. ప్రజారవాణా కోసం ఈ బస్సులను వినియోగించనున్నారు. మరికొన్ని నెలల్లో ఈ బస్సులను సరఫరా చేయనుంది. ఇప్పటికే 18,477 బస్సులను అశోక్ లేల్యాండ్ సరఫరా చేసింది. ఎన్‌పీఏలు బదిలీ: ప్రైవేటు రంగానికి చెందిన బంధన్ బ్యాంక్ తమ హౌసింగ్ ఫైనాన్స్‌కు సంబంధించిన ఎన్‌పీఏలను అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి బదిలీ చేయనుంది. 2023 సెప్టెంబర్ 30 వరకు ఉన్న రూ.775.62 కోట్ల ఎన్‌పీఏలను బదిలీ చేయనున్నారు. స్విస్ ఛాలెంజ్ పద్ధతిలో బిడ్లు ఆహ్వానించనున్నారు.

## తెలంగాణలో కొత్తవేరియంట్ కలకలం..

**ఐసోలేషన్ వార్డుకు తరలింపు.. ప్రత్యేక పరీక్షలు నిర్వహణ..**

కరోనా మహమ్మారి మళ్ళీ హడలెత్తిస్తుంది.. దేశాన్ని షేక్ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వైద్య సిబ్బంది అలర్ట్ అయ్యారు. మాస్క్ మస్ట్ చేస్తున్నారు.. ఐతే కొత్త వేరియంట్ లక్షణాలతో ఎంజీఎంకు వచ్చిన ఓ పేషెంట్?ను అక్కడి వైద్య సిబ్బంది కోవిడ్ వార్డు?కు తరలించారు. ఇసోలేషన్?లో ఉంచి పరీక్షలు నిర్వహిస్తున్నారు.




వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో మాస్క్ రూల్స్ కచ్చితంగా అమలు చేస్తున్నారు. మాస్క్ ధరించక పోతే ఆసుపత్రిలోకి అనుమతించడం లేదు. ఆసుపత్రి పరిసరాల్లో నో మాస్క్ నో ఎంట్రీ పోస్టర్స్ ఏర్పాటు చేసి పేషెంట్లు ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. ఇప్పటికే కొత్త వేరియంట్ కలవర పెడుతున్న తరుణంలో ఓ వ్యక్తి కోవిడ్ లక్షణాలతో ఎంజీఎంలో చేరడం హాట్ టాపిక్ గా మారింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఓ పేషెంట్ దగ్గు, జలుబు, ఫ్లూ లక్షణాలతో ఇబ్బందులు పడుతూ ఎంజీఎం ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చారు. ఎంజీఎంకు రావడానికంటే ముందు ప్రైవేట్ ల్యాబ్?లో ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షల్లో కొత్త వేరియంట్ లక్షణాలు కనిపించడంతో ఎంజీఎం ఆస్పత్రికి రెఫర్ చేశారు. ఎంజీఎంలో ఇప్పటికే 50 బెడ్స్?తో ప్రత్యేక కోవిడ్ వార్డును ఏర్పాటు చేసిన వైద్యులు కోవిడ్ లక్షణాలతో వచ్చిన పేషెంట్?ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐసోలేషన్ వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్న ఎంజీఎం వైద్య సిబ్బంది.. ప్రతి ఒక్కరూ విధిగా మాస్క్ ధరించి రావాలని ఆదేశించారు.

## హామీలు నెరవేర్చడం లేదు..

**కాంగ్రెస్ సర్కార్‌పై కడియం శ్రీహరి విమర్శలు**

ఆరు గ్యారెంటీల పేరిట మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల విషయంలో కాంగ్రెస్



మాట తప్పుతోందని ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.4 వేల భృతి ఇస్తామని హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ సభలో ప్రియాంక గాంధీ చెప్పారని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా దీన్ని పొందుపర్చారని అన్నారు. అయితే ఇప్పుడు నిరుద్యోగ భృతి హామీ తాము ఎక్కడా ఇవ్వలేదని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో చెప్పడం సరికాదని విమర్శించారు. అలాగే రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణాలను డిసెంబరు 9న మాఫీ చేస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటి వరకు అమలు చేయడం లేదని కడియం శ్రీహరి అన్నారు. వరికి మద్దతు ధరకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ మాట తప్పిందని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టంచేశారు.

## అక్రమ నిర్మాణాలకు అధికారుల
# అభయ హస్తం..?

**జోన్5లో విచ్చలవిడిగా అనధికారిక నిర్మాణాలు..!**

**ఫిర్యాదులపై లేని స్పందన..?**

**విశాఖపట్నం/మురళి నగర్ డిసెంబర్ 21సీమకిరణం** జీవీఎంసీ జోన్5, 51వార్డు, కళింగనగర్, మాధవధార, మురళి నగర్, సచివాలయం సంఖ్య, 289, బిఎ, నంబర్: 1086/2701/బి/జెడ్4/ఎం.ఏ.ఆర్/2019,తో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు





లేని అదరపు అంతస్తు నిర్మాణం జరిగింది. ఈ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ విభాగం నుండి ఎటువంటి అనుమతులు లేకపోయినా, ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు మండిపడు తున్నారు. సచివాలయ ప్లానింగ్, అధికారులు, ఈ అక్రమ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని, స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ,అతి ఖరీదైన విలాసవంతమైన ప్రాంతాల్లో ఇటువంటి అనాధికా నిర్మాణాలు జరగడం ద్వారా కోట్ల రూపాయలు బిల్డర్లు లబ్ధి పొందుతున్నారు, ఈ మధ్య కాలంలో జోన్5 అనేకమైన అనాధికారిక నిర్మాణం జరుగుతున్నాయి. అధికారులు పర్యవేక్షణలోపము, అంతర్గత ఒప్పందాల వలనో, తెలియదు గాని అనాధికారిక అదనపు నిర్మాణాలకు, ప్లానింగ్ అధికారులు సహకారాలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా జోన్5 ప్లానింగ్ అధికారులు టిపిఓ,ఏసిపి సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకొని,జోన్ 5పై పడుతున్న అవినీతి మరకలు తుడిపేయాలని, జీవీఎంసీ కమిషనర్ సిసిపి డిప్యూటీ మేయర్ నగరంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టాలని నగర ప్రజలు కోరుతున్నాను.

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి

**బిజెపి కావలి పట్టణ శాఖ**

**కావలి డిసెంబర్ 21సీమకిరణం** భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం అధ్యక్షతన బిజెపి కావలి పట్టణ కార్యవర్గ



సమావేశం పట్టణంలోని హెూటల్ నమస్కార్ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించరు.ఈ కార్యవర్గ సమావేశంలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు చర్చించరు.



ఆనంతరం వారు మాట్లాడుతూ .పట్టణంలోని సమస్యలపై ప్రతి బిజెపి కార్యకర్త కృషి చేయాలని తీర్మానం చేయడం జరిగింది. పట్టణంలోని బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖులు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా శక్తివంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్ల పల్లి భరత్ కుమార్,అంచిపాకు కమల, జిల్లా ఇంచార్జ్ వెంకయ్యానాయుడు , కావలి అసెంబ్లీ కన్వీనర్ సి వి సి సత్యం,రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్ ,కూరాకుల సవింద్ర, పట్టణ ఉపాధ్యక్షులు లక్కరాజు భాస్కర్, మహిళా మోర్చా పట్టణాధ్యక్షుడు ఉదయలక్ష్మి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొచ్చు లక్ష్మీ ప్రసన్న మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**పినపాక/ మణుగూరు డిసెంబర్ 21 సీమకిరణం :** భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్ట్ ) బందారుగూడెం హమాలీ కార్మికుల సమావేశం గురువారం హమాలి కార్మికుల



నాయకుడు శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు మాట్లాడుతూ హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు రోజురోజుకి వైఫల్యం చెందుతున్నాయని అన్నారు. కొత్తగా నెలకొన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డుకు కోసం కృషి చేసి వారి జీవితాలకి ఉపయోగపడే విధంగా బోర్డ్ ఏర్పాటు చేయాలనిఅన్నారు. అదేవిధంగ్గా కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి పని భారంతో. చాలీచాలని ఉపాధితో వారు జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం హమాలీ కార్మికులకు రక్షణ ఉండే విధంగా చట్టాలు చేసి వారికి ఉపయోగపడాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సుధాకర్.రమేష్. సాంబయ్య. మరి కొంతమంది హమాలి కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**పినపాక/ మణుగూరు డిసెంబర్ 21 సీమకిరణం :** తెలంగాణ రాష్ట్రంలో మరో ఎన్నికల సందడి ప్రారంభమైంది. డిసెంబర్ 27వ తేదీన సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వాహణ కోసం రంగం సిద్ధమైంది.ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. అక్టోబర్ నెలలో జరగాల్సిన ఈ ఎన్నికలు, అనేక తర్జనభర్జనల మధ్య కోర్టు ఆదేశాల మేరకు వాయిదా పడ్డాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడిన సింగరేణి ఎన్నికలను డిసెంబర్ 27న నిర్వహించేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మొత్తం మీద ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైన నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హత సాధించిన 13 కార్మిక సంఘాలు, ఇక ప్రచారంపై దృష్టి సారించనున్నాయి.కార్మికులను ప్రసన్నం చేసుకోవడం కోసం వ్యూహరచనల్లో కార్మిక సంఘాలు, నాయకులు ఎత్తుకు పైఎత్తులతో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# ఇంతకుముందు ఒక లెక్క

**ఇప్పటినుంచి మరో లెక్క...అన్న వస్తున్నాడని చెప్పండి..!**

**పత్తికొండ ఎమ్మెల్యే టికెట్ అభ్యర్థి నేనే... మురళీధర్ రెడ్డి ప్రకటనతో వైకాపాలో అలజడి**

**పత్తికొండ డిసెంబర్ 21సీమకిరణం :** నియోజకవర్గంలో సేవ కార్యక్రమాలతో ఇప్పటికే ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు పోచిమి రెడ్డి మురళీధర్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుక వేదికగా తన మనసులో మాట బయటపెట్టారు. వైయస్ ఫ్యామిలీకి వీర విధేయుడుగా ఉన్న మురళీధర్ రెడ్డి ఈసారి పత్తికొండ ఎమ్మెల్యే టికెట్ పార్టీ నుంచి తనకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోచిమిరెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో విస్తృత సేవ కార్యక్రమాలు చేపడుతూ పత్తికొండ పై మురళీధర్ రెడ్డి మంచి పట్టు సంపాదించారు. టైలరింగ్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి మన్ననలు చురగొన్నారు. పట్టణ ప్రజలకు ఉచిత మంచినీరు, నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉచిత వైకుంఠ ఏర్పాటు, తదితర కార్యక్రమాలతో ప్రజల ఆదరాభిమానాలు సంపాదించారు. దివంగత వైయస్సార్ నుంచి నేడు ముఖ్యమంత్రి జగన్ వరకు ఆ కుటుంబానికి సేవకుడిగా ఉన్న మురళీధర్ రెడ్డి ఇంటి పేరు కూడా వైయస్ మురళి అన్న పేరు ఇక్కడ వాడుకలో ఉంది. పార్టీ , జగన్ కుటుంబానికి సంబంధించిన అనేక సేవ కార్యక్రమాలు ఎమ్మెల్యే కు దీటుగా చేస్తూ గత కొన్నేళ్లుగా సేవ తో పత్తికొండ అంత అభిమానాన్ని చురగొన్నారు. ఎమ్మెల్యే అనుసరిస్తున్న వైఖరి నచ్చక ఆమె కు దూరంగా ఉంటూ తనదైన శైలిలో ప్రజా సేవ చేస్తూ వస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పత్తికొండ సమన్వయకర్తల నియామకంలో మురళీధర్ రెడ్డి చెప్పిన వారికి పత్తికొండ స్థానం లభించింది. తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరింప చేసేందుకు అన్న వస్తున్నాడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గడపగడపకు సేవాదళ్ తీసుకొని వెళ్తూ ప్రజలతో నిత్యం





మమేకమవుతున్నారు. తాజాగా స్థానికత పేరుతో మురళీధర్ రెడ్డి చేసిన ప్రకటన అధికార వైసిపిలో అలజడి లేపింది. పార్టీ అధినేత పుట్టినరోజు వేడుకగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కి గట్టి షాక్ తగిలింది.

**జగనన్న పై నమ్మకం ఉంది- పత్తికొండ టికెట్ నాకే :** పత్తికొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి టికెట్ తమకుటుంబానికేనని వైసీపీ నాయకుడు పోచమిరెడ్డి సేవాదళ్ వ్యవస్థాపకుడు మురళీధర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక స్వగృహంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావం నుంచి పత్తికొండలో పార్టీ కోసం పని చేసింది తమ కుటుంబమేనన్నారు. ఇన్ని రోజులు పార్టీ అభివృద్ధి కోసం మాత్రమే పనిచేశామని ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బర్లో నిలిచేందుకు సిద్ధమవుతున్నామన్నారు. వైయస్ కుటుంబంతో మూడు తరాల అనుబంధం తమ కుటుంబానికి ఉందని, అయితే ఏనాడూ పార్టీ నుంచి ఏమీ ఆశించలేదన్నారు. గతంలో 30 ఏళ్ల క్రతం వరకు పత్తికొండ నియోజకవర్గం నుండి పత్తికొండ, తుగ్గలి, మద్దికెర మండలాల పరిధిలోని స్థానిక నేతలు ఎమ్మెల్యేలు గా పనిచేశారని ఆ తర్వాత స్థానికేతరులే ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యార న్నారు. వారు స్థానిక నేతలు కాకపోవడంతో పత్తికొండ నియోజకవర్గాన్ని కేవలం ఓటుబ్యాంకుగా ఉపయోగించుకుని అభివృద్ధి ని గాలికొదిలేశారన్నారు. అందుకే ఇన్ని సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి పనిచేసిన తమకుటుంబం స్థానిక నేతలుగా నియోజకవర్గ అభివృద్ధికి పనిచేయాలని ఎమ్మెల్యే బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నామవుతున్నామన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్ ను కలిశామని నూటికి నూరుశాతం టికెట్ తమ కుటుంబానికేనని వచ్చే ఎన్నికలలో వైఎస్ఆర్సీపీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కోటేశ్వరరావు, ఎంపీటీసీ అనిత, బోడ సావిత్రి, లైట్ నాగరాజు, సేవాదళ్ సభ్యులు గోవిందరాజులు, బసన్న, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి పై దాడి చేసిన వారిని
# వెంటనే అరెస్ట్ చేయాలి

**ఏపీయూడబ్ల్యూజే విలేకరులకు ప్రత్యేక చట్టం తీసుకోవాలి**

**విలేకరులపై దాడి చేసిన వారిపై నాన్ బైబుల్ సెక్షన్లు నమోదు చేయాలి**

**పత్తికొండ డిసెంబర్ 21సీమకిరణం** పత్తికొండ డివిజన్ ఆలూరు నియోజకవర్గంలో వున్న ఆస్పరి మండలం ఆంధ్రజ్యోతి విలేకరి శివకేశవ పై దాడి చేసిన మంత్రి గుమ్మనూరు




జయరాం అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని అన్నారు.గురువారం పత్తి కొండ పట్టణంలో కూడలి స్తంభాల కూడలి నందు ఏపీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీయుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ గౌడ్ అధ్యక్షత వహించగ ముఖ్య అతిధులుగా ఏపీయుడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.సాల్ రంగడు గౌరవ అధ్యక్షులు ఎం.రంగన్న లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత విలేకరుల పై దాడులు రోజు రోజుకు రాజకీయ నాయకుల వర్గాల మధ్య జరిగేటటువంటి వివాదాలను విలేకరులపై చూపించి దాడులు చేసే ప్రయత్నం మానుకోవాలని ఏదైనా ఉంటే ఖండన ఇవాళ గాని తప్ప దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని వైఎస్ఆర్సిపి నాయకులకు హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విలేకరులకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి విలేఖలపై దాడి చేసినటువంటి వారికి నాన్ బెయిల్ సెక్షన్స్ విధించి కేసు నమోదు చేసి రిమాండ్ పంపాలని డిమాండ్ చేశారు.దాడి చేసిన గుమ్మునూర్ జయరాం అనుచరులను వెంటనే కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేశారు.ఈక కార్యక్రమానికి సంఘీభావం తెలియజేయడానికి టిడిపి బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు అనంతరం తాసిల్దార్ కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇర్ఫాన్.ఓబులేష్.మంజునాథ్.పక్కిరప్ప.పవన్ కుమార్.కాకి రాజు.రంగన్న. హనుమంతు అన్సర్ బాషా.షరీఫ్.సూర్య గౌడ్.లక్ష్మీనారాయణ. మధుబాబు.హేమంత్ కుమార్.రాముడు.సుల్తాన్.బద్రినాత్. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ సుధాకర్.ఎస్సీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సోమ్లు నాయక్.బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రంజిత్ కర్నే.రామాంజనేయులు. బ్రహ్మయ్య. సత్య నారాయణ.చక్రాల రామానాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న జన్మదినం సందర్భంగా పేదలకు
# 2000 ఇంటి పట్టాల పంపిణీ - ఎమ్మెల్యే

**కదిరి డిసెంబర్ 21సీమకిరణం** కదిరిమున్సిపల్ పరిధిలోని, కుట్టాగుళ్ల, మూర్తి పల్లి, బైపాస్ రోడ్డు జగనన్న లేఅవుట్ ల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా దాదాపు 2000 పైగా ఇంటి పట్టాలను రేషన్ కార్డు కలిగి ఉండి అర్హత కలిగిన పేదలకు కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి గారు పంపిణీ చేశారు. మొదట ఎమ్మెల్యే గారు కేక్ కట్ చేసి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్



జగన్మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ %౦% రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కళ్లకు గంతులు కట్టుకొని నిరసన

**చిలమత్తూరు డిసెంబర్ 21సీమకిరణం :** 10 రోజు సమ్మె సందర్భంగా అంగన్వాడీలు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా




అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడిల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలన్నారు. అప్పటి వరకు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు నరసింహప్ప లక్ష్మీనారాయణ, రమచంద్ర అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభారాణి రామతులసి,పద్మావతి,జయమ్మ,వనజ,సునీత,మాలిన, ఈశ్వరమ్మ,శారద, పుణ్యవతి, తోలసి,తదితరులు పాల్గోన్నారు.

# ఆర్కేపీఎల్ టీ 10 మెగా టోర్నమెంట్

**గెలిచిన విన్నర్స్ కు కప్పు గెలిచి 1 లక్ష బహుమతి, రన్నర్స్ కు 50వేలు, కప్పును అందించిన ఆర్కేపీఎల్ టీమ్ 10 నిర్వహకులు రమాకాంత్ రెడ్డి, పొగాకు రామచంద్ర, సుధాకర్ రెడ్డి**









**సోమందేపల్లి డిసెంబర్ 21 సీమకిరణం** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎంతో ప్రతిష్టాత్మకంగా నవంబర్ 23వ తేదీన ఆర్కేపీఎల్ టీం 10 మెగా టోర్నమెంటును సీనియర్ వైసీపీ నాయకులు రమాకాంత్ రెడ్డి,ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ ఆర్కేపిఎల్ టీ 10 మెగా టోర్నమెంట్ ఉద్దేశం, సీఎం వైయస్ జగన్ రెడ్డి, యువతను ప్రోత్సహించడమే మా లక్ష్యం అని అంటుంటారని సీఎం జగన్మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఈ ఆర్కేపీఎల్ టీ 10 మెగా టోర్నమెంట్ను ప్రారంభించామని, అందువలన గురువారం సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి , పుట్టినరోజు సందర్భంగా ఒక నెల రోజుల నుండి 81 టీమ్స్ తో మొదలుపెట్టి 81 టీమ్స్ కుగాను, పెనుకొండకు చెందిన విన్నర్ పెనుకొండ థండర్స్, ఫైనల్ మ్యాచ్ లో గెలవడం జరిగింది, వారికి 1 లక్ష నగదు, కప్పు, రన్నర్స్ కు 50వేలు నగదు, అందించారు. నెల రోజుల పాటు ఈ టోర్నమెంటును దిగ్విజయం కావడానికి రమాకాంత్ రెడ్డి కుమారుడు పార్థసారథి రెడ్డి, నడిపించడం చాలా ఆనందంగా ఉందని క్రీడాకారులు క్రీడా అభిమానులు కొనియాడారు. అంతేకాకుండా టోర్నమెంటును ఆర్గనైజింగ్ చేసి దగ్గర ఉండి చూసుకున్న, సుధీర్ రెడ్డి, బాబా, వేణుగోపాల్, ఇంకా టోర్నమెంటు నిర్వాహకులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేసిన రమాకాంత్ రెడ్డి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వాల్మీకి రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, వైసీపీ నాయకులు కౌన్సలర్ పుష్పం సుధాకర్ రెడ్డి, వైసిపి నాయకులు రొద్దం అక్కులప్ప, పరిగి బాలాజీ,కర్ర సంజీవరెడ్డి, గ్రామ సర్పంచ్ భర్త నరసింహామూర్తి, చాలకూరు జగదీష్ రెడ్డి, క్రికెట్ ఆటగాళ్లు, క్రికెట్ అభిమానులు,ప్రేక్షకులు, ఫైనల్ మ్యాచ్ ను చూడడానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీమకిరణం
శుక్రవారం 22 డిసెంబర్, 2023

## రాక్షస పాలనకు చరమగీతం పాడుతాం...సిఐటియు

**ఆలూరు డిసెంబర్ 21 సీమకిరణం :** హామీలు అమలు చేయని రాక్షస పాలనకు చరమ గీతం పాడుతామని సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి కెపి.నారాయణస్వామి,ఏపి







అంగన్వాడీ వర్కర్స్%ు%హెల్పర్స్ యూనియన్ తాలుకా కార్యదర్శి జయశ్రీ అన్నారు.గురువారం 10వ రోజు సమ్మెలో భాగంగా అంబేద్కర్ సర్కిల్ లో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా నియత్రుత్వ ధోరణి వ్యవహరిస్తుందన్నారు. అధికారంలోకి రాకముందు జగన్మోహన్ రెడ్డి తెలంగాణలో కంటే ఎక్కువ వేతనాలు పెంచుతానని, ఉద్యోగ భద్రత,అర్హులకు ప్రమోషన్లు,రిటైర్మెంట్ బెనిఫిట్,పెన్షన్ కల్పిస్తానని మాట ఇచ్చి మరిచారన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడి లకు కనీస వేతనం26000/- రూపాయలు ఇవ్వాలని ,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ లు ఇవ్వాలన్నారు. . మిని అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీలో చేర్చాలని, వర్కర్లకు హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని , ఐసిడిఎస్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ల సమ్మెకు మద్దతుగా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు అశోక్,చెన్నప్ప,కోటప్ప,తిమ్మప్ప,రాజుమద్దతు తెలిపారు.ఈ కార్యక్రమం లో సిఐటియు తాలూకా నాయకులు కృష్ణ,షాకీర్,డివైఎఫ్ఐ నాయకులు మైన, గోవర్ధన్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు భారతి, లీలావతమ్మ. సరోజమ్మ. బాలరంగమ్మ, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి, పుష్పవతి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సేవకుల న్యాయం చేయండి: సిఐటియు

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 21 సీమకిరణం** ప్రతి గ్రామాలలో అధికారులకు అందుబాటులో ఉంటూ గ్రామ సేవకునిగా సేవలు అందజేస్తున్న గ్రామ సేవకుల



న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించాలని గురువారం మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర సిఐటియు డివిజన్ నాయకులు కేపీ నారాయణస్వామి,ఆలూరు సిఐటియు నాయకులు షాకీర్ పత్తికొండ వీఆర్ఏల డివిజన్ కార్యదర్శి అశోక్,వీఆర్ఏ ల మండల అధ్యక్షులు చంద్రయ్య నిరసన చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ లక్ష్మీనారాయణకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సేవకులకు కనీస వేతనం అమలు చేస్తూ అర్హత ఉన్న వారికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం గ్రామాలలో నిర్వహిస్తున్న భూ సర్వేలో గ్రామ సేవకుల సేవలు చాలా కీలకమైందని, వారికి ప్రతి నెల సక్రమంగా వేతనాలను చెల్లించాలన్నారు.పెండింగ్ లో ఉన్న అల్వెన్సును వెంటనే మంజూరు చేయాలన్నారు. అనంతరం తాసిల్దార్ స్పందిస్తూ వినతి పత్రమును ప్రభుత్వానికి ఫ్యాక్స్ ద్వారా పంపిస్తానని,తమ న్యాయమైన డిమాండ్ ల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సేవకులు ఎల్లప్ప,గోవిందు, రవి,అశోక్,సురేంద్ర , హనుమయ్య,బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 21 సీమకిరణం** కరువుతో అల్లాడిపోతున్న రైతులను, కౌలు రైతులను, వ్యవసాయ కూలీలను తక్షణమే ఆదుకోవాలని కోరుతూ రైతు సంఘం,




వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గనేకల్లు, కుప్పగల్లు, జాలిమంచి, దొడ్డనకేరి, మాంత్రికి, సంతే కూడ్లూరు, పెద్దహారివాణం, డాణాపురం, సచివాలయాల ఎదుట ఆందోళన నిర్వహించి, ఆయా సచివాలయాల అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.లింగన్న మాట్లాడుతూ.. జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, దిగుబడి పూర్తిగా తగ్గిపోయి రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు మరింత నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరువు సమయంలో ఉదారంగా ఆదుకోవలసిన ప్రభుత్వం కేవలం కరువు మండలాలు మాత్రమే ప్రకటించి చేతులు దులుపుకోవడం సరికాదని, తక్షణమే కరువు సహాయక చర్యలు భాగంగా ప్రతి ఎకరాకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం 25వేల నుండి 50 వేల రూపాయల వరకు పంట నష్టపరిహారం ఇవ్వాలని, పశువులకు పశుగ్రాసం అందించాలని, బ్యాంకు రుణాలు రద్దు చేయాలని, ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని, 600 వేతనం వచ్చే విధంగా చూడాలని, నిత్యవసర వస్తువుల సరుకులు ఆరు నెలలు పాటు ఉచితంగా ప్రతి పేద కుటుంబానికి ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న సుమారు 8 నుండి 10 వారాల ఉపాధి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు కే.శేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రంగనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘం మండల నాయకులు గోవిందు, హనుమంత్ రెడ్డి, భాష, వెంకటేశు కమల్నాథ్, నర్సింలు హుసేని ఆయా గ్రామాల, రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలి

**ఆలూరు డిసెంబర్ 21 సీమకిరణం :** ఏపి గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆలూరులో




ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన చేపట్టి డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి కెపి.నారాయణస్వామి, వీఆర్ఏ సంఘం డివిజన్ అధ్యక్షుడు అశోక్ జ మాట్లాడుతూ తెలంగాణ తరహాలో వీఆర్ఏ ల కు పే స్కేల్ అమలు చేయాలి,వీఆర్ఏ ల కు 30% ఉన్న పర్సెంటేజ్ ని 70% పెంచి వీఆర్వో పోస్ట్ లు నియమించాలి, డిగ్రీ అర్హత ఉన్నవారికి గ్రేడ్ వన్ వీఆర్వో ప్రమోషన్ ఇవ్వాలి, ఇంటర్మీడియట్ అర్హత ఉన్నవారి కి -గ్రేడ్ 2 ప్రమోషన్ ఇవ్వాలి,సిపిటి ఎగ్జామ్ రద్దు చేయాలి. నామినీ వీఆర్పి గా పనిచేస్తున్న వారిని తక్షణమే.. వారి కుటుంబ ఒప్పందంతో రెగ్యులర్ . వీఆర్పి గా నియమించాలి. మరణించిన వీఆర్ఏ లకు పెండింగ్ లో ఉన్న గ్రాట్యీట్ అమౌంటు ఇవ్వాలి. వయసు నిమిత్తం లేకుండా వారి వారసులకు ఉద్యోగం ఇవ్వాలి. ప్రభుత్వం ప్రకటించిన 500 డి ఎను 2018 జూన్ నుండి వేతనంతో కూడిన డి ఏ గా తక్షణమే కొనసాగించాలి, రికవరీ చేసిన అమౌంటును వీఆర్ఏ అకౌంట్ లోకి తక్షణమే వేయాలి. రీ సర్వేలో వీఆర్ఏ లను సొంత గ్రామంలో కాకుండా ఇతర రెవెన్యూ గ్రామాల్లో పని చేయించకూడదు బిఎల్ఓ డ్యూటీ లో నుండి వీఆర్ఏలను మినహాయింపు ఇవ్వాలని ఈ కార్యక్రమంలో మండల సిఐటియు నాయకులు షాకీర్,చెన్నప్ప,కోటప్ప,తిమ్మప్పతదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు ముఖ్యఅతిథిగా...

# పాల్గొన్నహోంమంత్రి తానేటి వనిత

**కొవ్వూరు డిసెంబర్ 21 సీమకిరణం** ఏలూరు లో జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని)తో కలిసి పలు సేవా కార్యక్రమాలను





ప్రారంభించారు. భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలను హోంమంత్రి తానేటి వనిత ప్రారంభించారు. కామినేని హాస్పటల్స్, రెడ్ క్రాస్ సొసైటీ, ఏలూరు వారి సౌజన్యముతో ఈ శిబిరాలను నిర్వహించారు. %జుజ+%,బ్లడ్ షుగర్, బి.పి. తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ళలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం పథకాలు అందించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా పాలన సాగించారన్నారు. ఈ వేదికపై రాజ్యాధికారం పొందిన మహిళలుగా ఇంతమంది మీ ముందు ఉండటానికి కారణం సీఎం జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. రాజ్యాధికారం అంశంలోరాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేసిన ఏకైక నాయకుడు జగనన్న అని కొనియాడారు 2019లో మహిళల ఆశీస్సులతో సీఎం జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేశారని జగనన్న ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు ప్రతి ఒక్క కుటుంబం సీఎం జగన్ మోహన్ రెడ్డిని సొంత వ్యక్తిలా భావించారన్నారు. గత పాలకులు ఎప్పుడూ మహిళల సంక్షేమం, సాధికారిత కోసం కృషి చేయలేదని విమర్శించారు. ఇన్ని సంక్షేమ ఫలాలు మళ్ళీ పొందాలంటే రాష్ట్రానికి సీఎంగా మరలా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉండాలన్నారు పేదల కోసం ఆలోచించే వై.ఎస్. జగన్ కు ప్రజల ఆశీస్సులు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించాలని హోంమంత్రి తానేటి వనిత ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు జడ్పీ సీఈవో కె.ఎస్.ఎస్. సుబ్బారావు ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు డాఎం కొడాలి రామ్ ప్రసీన్ మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఘనంగా వై. యస్. జగన్మోహన్ రెడ్డి

## 52వ జన్మదిన వేడుకలు

**చిలమత్తూరు డిసెంబర్ 21సీమకిరణం :** మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణం లో నున్న దివంగత నేత వై, యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర జడ్పీటీసీ అనూష అధ్యక్షుతన మరియు మండల పరిధిలో నున్న వైస్సార్సీపీ నాయకులు, అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని నాయకుడు మన ప్రియతమా ముక్యమంత్రి వై, యస్ జగన్మోహన్ రెడ్డి అని, రాష్ట్ర మంత పాదయాత్ర చేసి ప్రజలుకు దగ్గరైన ప్రజానాయకుడని రైతుల కోసం, ఎన్నో





పథకాలను ప్రవేశ పెట్టి, రైతుల కోసం, ఆర్. బి.కే. కేంద్రాలను నిర్మించడని, అదేవిధంగా ప్రజల వద్దకే పాలన అంటూ గ్రామ సచివాలయం లను నిర్మించిన ఘనత రాష్ట్రం లో ఒక్క జగన్మోహన్ రెడ్డి కె దక్కిందని, అలాంటి నాయకుడు మళ్ళీ మళ్ళీ మన రాష్ట్ర నీకి ఎంతో అవసరం అని మళ్ళీ వచ్చే ఎన్నికల్లో వైస్సార్సీపీ జండా రాష్ట్రమంత ఏగరావేయాలని తెలిపారు, ఈ సందర్బంగా నాయకులు, అభిమానులు, జై జగన్ అంటూ నినాదలు చేసారు,అనంతరం జడ్పీటీసీ అనూష గృహం దగ్గర ఏర్పాటు చేసిన విందుకు ర్యాలీ గా వేళ్లడం గరిగింది, ఈ సందర్బంగా పేదలకు బట్టలు పంపిన చేయడం జరిగింది,ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ అనూష,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్,శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి, బలిజపల్లి రాజారెడ్డి, వైస్ ఎంపీపీ బయప్ప, వైస్ ఎంపీపీ బాబు, కొండప్ప, నాగరాజు స్వామి, డీలర్ చౌడప్ప, కాసిం సాబ్,షఫీ ఉల్లా, మాజీ సింగిల్ విండో కంచెట్టుపల్లి నరసింహారెడ్డి, టేకులోడు జిబి ఉల్లా, సర్పంచులు జనార్దన్ రెడ్డి, కొడికొండ సర్పంచ్, నాయకులు శివారెడ్డి, వెంకట్ రాముడు, మసాలాపల్లి రంగప్ప, కోడూరు శంకరప్ప,పి సి ఎల్ రమేష్, డీలర్ దాదా పీర్, వడ్డుపల్లి ఆంజనేయులు, మరికొత్తపల్లి బాబు రెడ్డి, సాములపల్లి లక్ష్మీనారాయణ, రాము, మొరంపల్లి నారాయణస్వామి, రవి, లక్ష్మీపతి, కంచెట్టుపల్లి నాగిరెడ్డి ,రాము, తుమ్మలకుంట జి క్రియ, షామీర్, దేమ కొత్తపల్లి నందా, లక్ష్మీనారాయణ,నెంబర్ మున్వర్, ఆదేపల్లి నెంబర్ ఆజప్ప, రవణతుల్లా, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరు సబ్ కలెక్టర్ గా ఆశుతోష్ శ్రీ వాస్తవ

**కొవ్వూరు డిసెంబర్ 21 సీమకిరణం :** తూర్పుగోదావరి జిల్లా లో ఉన్న కొవ్వూరు సబ్ కలెక్టర్ ఆశుతిష్ శ్రీ వాస్తవ బుధవారం నాడు బాధ్యత స్వీకరించారు ఈ నేపథ్యం లో



తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవి లతతో మర్యాద పూర్వకంగా సమావేశమై పుష్ప గుచ్ఛం అందజేశారు ఆశుతోస్ శ్రీ వాస్తవ ది స్వస్థలం మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ ఆయన 2021 లో యూపీఎస్సీలో 223 వ ర్యాంకు సాధించారు ఇంతకుముందు ఏఎన్ఆర్ జిల్లాలో ఉన్న పాడేరులో అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేస్తూ అక్కడినుంచి కొవ్వు సబ్ కలెక్టర్ గా బదిలీ అయ్యారు.

## అట్టహాసంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

**బిక్కవోలు డిసెంబర్21 సీమకిరణం:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొంకుదర గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి మరియు జిల్లా పరిషత్ మహిళా స్థాయి సంఘం చైర్మన్ రొంగల పద్మావతి అప్పాజీ పాల్గొన్నారు. ముందుగా వైయస్సార్సీపి నాయకులు



ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అందరికీ పంచారు అనంతరం ఆమె మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి మన ప్రియతమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ చక్రవర్తి,సమర్ధ నాయకుడు,ఆదర్శ పాలకుడని వచ్చే ఎన్నికల్లో కూడా జగన్మోహన్ రెడ్డి అని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్తి వీర మణి, పి ఏ సి ఎస్ చైర్మన్ సత్తి నాగిరెడ్డిరాజా ఎంపీటీసీ -2 పడాల వి. వి. సత్యనారాయణ రెడ్డి పి.వి,వైస్సార్సీపీ నాయకులు మల్లిడి కోదండం, కొవ్వూరి నాని, పడాల వి. వి. సత్యనారాయణ రెడ్డిబాబీ, కొవ్వూరి కాశీ అన్నపూర్ణ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు అనంతరం వృద్దులకు పండ్లు పంపిణి చేయడం జరిగింది.

### స్వాతంత్ర సమరయోధుల వారసులు స్వర్గీయ అరికెర జగదీష్ కి

## స్మారక గుర్తింపు ఇవ్వాలి

**మహనీయుల సంస్మరణ సేవా సమితి అధ్యక్షుడు డా. సందే మాధవరావు డిమాండ్**

**గుంతకల్లు డిసెంబర్ 21 సీమకిరణం :** గుంతకల్లు పట్టణంలో బ్రిటిష్ ప్రభుత్వకాలము నుండి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు చెందిన ప్రజా ప్రతి నిధులు స్వర్గీయ అరి కేరి రాయప్ప మరియు జగదీష్ గుర్తుగా పట్టణ ములో స్మారక గుర్తింపు కొరకు మన గుంతకల్లు పట్టణంలో ఎన్నో శతాబ్దాల క్రితం నుండి మహనీయుల ఆశయా లతో అరికెర కుటుం బం నకు చెందిన స్వర్గీయ అరికేరి రాయప్ప మరియు అరికేరి జగదీష్ మన గుంతకల్లు పట్టణం మరియు నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేసి యున్నారు. వీరు జిల్లా బోర్డు అద్యక్షులుగా,మునిసిపల్ ఛైర్మెన్ గా, శాసనసభ సభ్యులు గా పనిచేసి ఉన్నారు. అంతేగాక వీరి కుటుంబం స్వాతంత్ర సంగ్రామం లో పాల్గొని దేశం కోసం జైలు జీవితం అనుభవించారు. వీరి కుటుంబం చేసిన సేవలకు సమాజము లో గౌరవ





సూచనగా పాత గుత్తి రోడ్డుకు, గుత్తి రోడ్డుసర్కిల్ కు, రాయప్ప సర్కిల్,మరియు జగదీష్ రోడ్డు గా మునిసిపల్ పాలక వర్గం నుండి తీర్మానం చేసి స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు చెందిన వారికి గౌరవం ఇవ్వగలరు. మహనీయుల సంస్మరణ సేవా సమితి ద్వారా మీకు విన్నపము చేయడమైనది. ఈ కార్యక్రమంలో సేవాసమితి కార్యదర్శి ఏం. హంపయ్య,వనగొంది కిరణ్, మాదిగ దండోరా వెంకటేష్, మాదాసి కురువ నాయకులు శివ, జనసేన నాయకులు జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగు తెచ్చిన నాయకుడు సీఎం జగన్:కొత్తకోట చక్రధర్ రెడ్డి

**కొత్తచెరువు మండలం కేంద్రం నందు సీఎం జన్మదిన వేడుకలు...సంక్షేమ సామ్రాట్‌కి జన్మదిన శుభాకాంక్షలు**

**కొత్తచెరువు డిసెంబరు 21 సీమకిరణం: :** కొత్తచెరువు మండల కేంద్రం నందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కటింగ్ చేసి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు రాష్ట్ర సీఈసీ సభ్యులు,మాజీ సమన్వయకర్త డాక్టర్ సి కొత్తకోట సోమశేఖర్ రెడ్డి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట చక్రధర్ రెడ్డి, లోచర్ల రాజారెడ్డి, సాలమ్మ గారి శివప్రసాద్, రామచంద్ర, పాపన్న, కేసాపురం లక్ష్మిరెడ్డి, సుహేల్, సుభాన్, నదీమ్, కేశవ, సురేంద్ర, ఈశ్వర్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తకోట చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలు చేసిన ఘనత జగన్‌దేనన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి.. పేదల జీవితాల్లో వెలుగు తెచ్చిన నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. "తండ్రిని మించిన




తనయుడిగా జగన్ పాలన అందిస్తున్నారు. పూర్తి పారదర్శకంగా సంక్షేమం పథకాలు అందించిన ఘనత జగన్‌దే. అవినీతికి తావులేకుండా, అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాం" అని కొత్తకోట పేర్కొన్నారు.తండ్రికి మించిన తనయుడుగా జగన్ పేరు తెచ్చుకున్నారు. పేదల చేయి పట్టుకుని నడిపిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆస్పత్రులు ఇలా అన్నీ అందుబాటులోకి తెచ్చారు. అన్నీ కళ్లముందే కనిపిస్తున్నాయి. 2024 లో పుట్టపర్తి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం జగన్ మోహన్ రెడ్డికి కానుకగా ఇద్దామని, పుట్టపర్తి నియోజకవర్గం టికెట్ ఎవరికీ ఇచ్చినా భారీ మెజారిటీతో 2024 లో గెలిపించుకుందామని కొత్తకోట చక్రధర్ రెడ్డి అన్నారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380



## సమస్యలు పరిష్కరించకుండా...

# తాళాలు పగలగొట్టడం న్యాయమా

**పుట్టపర్తి డిసెంబర్ 21 సీమకిరణం:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యల్ని పరిష్కారం చెయ్యకుండా అంగన్వాడీ కేంద్రాల తాలాలు పగలగొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, పదో రోజు జరిగిన సమ్మె సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్



వెంకటేష్ పేర్కొన్నారు . పుట్టపర్తి ఐసిడిఎస్ కార్యాలయం ముందు గురువారం 10వ రోజు జరిగిన నిరసనలో భాగంగా పది రోజులు అయిందని , అంగన్వాడీలు పదో నంబరు వచ్చే విధంగా కూర్చొని నిరసన తెలిపారు. ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తూ ఒంటి కాలు మీద నిలబడి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి సమస్యలను పరిష్కార దిశగా చేయాలని దండం పెట్టి నినాదాలు చేశారు. అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం వెంటనే ఆపాలని, తాళాలు పగలగొట్టిన వారి మీద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. ఒకవైపు చర్చలకు ఆహ్వానిస్తూ రెండోవైపు ప్రభుత్వ అధికారులే అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొడుతున్నారని. అర్ధరాత్రి అపరాత్రులు లేకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తూ అంగన్వాడీలనే అవమానిస్తున్నారని ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాస్తూ సమ్మె విరమించకపోతే విధులకు గైర్హాజరైనట్లుగా భావించి కలెక్టర్ చర్యలు తీసుకుంటారని రాష్ట్ర ప్రభుత్వం బెదిరించడం సిగ్గుచేటన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పెరుగుతున్న ధరల కనుగుణంగా వేతనాలు పెంచాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మా అక్క చెల్లెమ్మలంటూ సమస్య పరిష్కారం చేయకుండా ప్రభుత్వ అధికారులతోనే తాళాలు పగలగొట్టడం సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు ద్వాక్రా మహిళలు పోలీస్ యంత్రాంగం మొత్తం అంగన్వాడి సెంటర్ల చుట్టూతిప్పటం వలన పరిపాలన స్తంభించే ప్రమాదం ఏర్పడిందని. అంగన్వాడి సెంటర్లో తెరవద్దని మద్దతు తెలియజేసిన లబ్దిదారులకి రేషన్ కార్డులు కట్ చేస్తాం. అమ్మబడి, పెన్షన్ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆపేస్తాం మని బెదిరింపులకు దిగడం బాధ్యత గల ప్రభుత్వం చేయాల్సిన పని కాదన్నారు. ఇప్పటికైనా బేషజాలంకి పోకుండా ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు వేతనాల పెంపు, గ్రాట్యూటి అమలు తదితర న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డిశంబర్ 25 నుండి పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు బ్యాళ్ళ అంజి ,పుట్టపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు సుజాత, కార్యదర్శి నాగమణి, కోశాధికారి మంజుల, భగవతి,తో పాటు మూడు మండలాల సెక్టర్ల లీడర్లు అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో

# చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు

**కావలి డిసెంబర్ 21 సీమకిరణం** కావలి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భవన్ నందు కావలి పట్టణ జన విజ్ఞాన అద్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం ఉదయం 10.50 కి కావలి పట్టణ మరియు కావలి మండల స్థాయి





చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. గౌరవాధ్యక్షులు డా. బి. రవికుమార్ ప్రశ్న పత్రాలను ఆవిష్కరించి జనవిజ్ఞాన వేదిక ఆశయాలను ,శాస్త్రీయ దృక్పథాన్ని వ్యాప్తిచేయడం కోసం జనవిజ్ఞాన వేదిక రెండు దశాబ్దాలకు పైగా చేస్తున్న కృషిని గురించి చెప్పి , ప్రజలు జనవిజ్ఞానవేదికలో ముమ్మరంగా సభ్యులుగా చేరి , మూడ విశ్వాసాల నిర్మూలన చేస్తూ సమాజాభివృద్ధి లో పాలుపంచుకోవాలని చెప్పారు .జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ఒక గంట వ్యవధిలో జరుగుతుందని , ఇచ్చిన ప్రశ్నపత్రంలోని 50 ప్రశ్నలకు ' ఓఎంఆర్ షీట్' లో జవాబులు ఎంచుకుని వ్రాయాలని చెప్పారు . ప్రధమస్థానంలో నిలిచిన విజేతలైన టీము లోని ముగ్గురిని జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ప్రకటించినారు. జిల్లా స్థాయి చెకుముకి పరీక్ష యొక్క తేది మరియు పరీక్ష స్థలము త్వరలోనే తెలియజేస్తామన్నారు. నేడు జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో కావలి పట్టణ , గ్రామీణ 29 పాఠశాలల నుండి ముగ్గురు ఒక టీముగా 87 విద్యార్థులు , హాజరుకాగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు టాలెంట్ టెస్ట్ జరిగిన ప్రాంగణానికి వచ్చారు . జనవిజ్ఞాన వేదిక సభ్యులు జానకిరామ్ , కల్లయ్య , జాన్ , సి. శారద, ఏం వి ఎన్ ప్రసాదరావు , ఖాదర్ బీ , మొగల్ సలీం , యస్ కే భాషా , ట్రెజరర్ సుబ్బరాయశర్మ , వెంకయ్య తదితర జనవిజ్ఞానవేదిక లో వివిధ పట్టణ , జిల్లాస్థాయి బాధ్యతలు నిర్వహిస్తున్న వారంతా టాలెంట్ టెస్ట్ ను సమగ్రంగా పర్యవేక్షించి సకాలంలో విజయవంతంగా టెస్ట్ జరిగేందుకు కృషి చేశారు. ఫలితాలు ఇలా ఉన్నాయి. కావలి టౌన్ ప్రభుత్వ స్కూల్స్ ప్రథమ బహుమతి మున్సిపల్ స్కూల్ 8 %స్త్ర% వార్డ్ ద్వితీయ బహుమతి ,4వ వార్డు మునిసిపల్ హై స్కూల్ మూడవ బహుమతి ఏపీ టీ డబ్ల్యూ ఎస్ గెలుపొందారని తెలిపారు అలాగే. బాలుర పాఠశాల కావలి ప్రైవేట్ స్కూల్స్ బహుమతులు ప్రథమ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ద్వితీయ ఐఏఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తృతీయ బహుమతి నలందా టాలెంట్ గెలుపొందారు. కావలి రూరల్ మండలం స్కూల్స్ ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్ సర్వాయపాలెం ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ ముసునూరు తృతీయ బహుమతి గెలుచుకున్నారు. గౌరవరం జడ్పీహెచ్ఎస్ టెస్ట్ ప్రారంభానికి ముందు రమణయ్య టీచర్, జేవీవీ సభ్యులు జనవిజ్ఞానవేదిక ప్రబోధగీతాన్ని ఆలపించారు టాలెంట్ టెస్ట్ అనంతరం పాల్గొన్న ప్రతి విద్యార్థికి 'పార్టిసిపేషన్ సర్టిఫికెట్ శాస్త్రీయ అవగాహన అంటే ఏమిటి ? అనే జనవిజ్ఞానవేదిక ప్రచురించిన పుస్తకాన్ని బహుమతిగా అందించారు. అధ్యక్ష కార్యదర్శులు ,జనవిజ్ఞాన వేదిక,తారితరులు పాల్గొన్నారు.

### సాదత్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కదిరి డిసెంబర్ 21సీమకిరణం :** కదిరి నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్నటువంటి



ఆర్డిసి సంస్థ పాఠశాల నందు గల బుద్ధిమాంద్య మరియు అంగవైకల్య పిల్లలకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి నేత సాదత్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో భోజనాలు అందించే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన జననేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ...జడ్పీటీసీ విరుపాక్షి ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 25 సీమకిరణం** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం మండల కేంద్రమైన చిప్పగిరి లో



ఉమ్మడి కర్నూలు జిల్లాల పంచాయతీరాజ్ వింగ్ జోనల్ అధ్యక్షులు,జడ్పిటిసి విరుపాక్షి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో భాగంగా ఆయన చిప్పగిరి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు టాబ్ లను పంపిణీ చేశారు. అనంతరం అక్కడి నుండి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు అందరూ కలిసి ర్యాలీగా వెళ్లి, బస్టాండ్ ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఊరేగింపుగా తన ఇంటి వద్ద జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. వైసిపి నాయకులు కార్యకర్తలు అందరూ జై జగన్,

జై జగన్ అంటూ నిజాలు చేస్తూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రజా



సంక్షేమం కోరే ఒకే ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిన అని,ఆయన జన్మది వేడుకలు జరపడంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి నిర్దేశించిన వై నాట్ 175 అనే నినాదంతో ముందుకు సాగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరిస్తూ, 175/175 సీట్లు కచ్చితంగా సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యార్థులు ఆధునిక బోధన కోసం విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేయడం, నాడు- నేడు తో పాఠశాలల రూపురేఖలను మార్చి విద్యారంగంలో ఎనలేని మార్పును తీసుకొచ్చారని తెలిపారు. అదేవిధంగా వైద్యరంగంలో కూడా అనేక మార్పులు చేస్తూ,

ప్రజల ఆరోగ్య సంక్షేమమే ధ్యేయంగా ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో 10032 వైఎస్ఆర్ క్లినిక్లను ఏర్పాటు చేసి



ప్రజల వద్దకే వైద్య సేవలను అందజేస్తున్నారని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకంలో ఒక కుటుంబానికి 5 లక్షల నుంచి 25 లక్షలకు పెంచి ప్రాణదాతగా పేరుగాంచారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కచ్చితంగా మన జగన్ మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బినిగిరి సర్పంచ్ వెంకటేశులు మాజీ వైసీపీ మండల కన్వీనర్ ఓబులేసు,వైఎస్ఆర్ సీపీ నాయకులు లోక్ నాథ్,నాగప్ప, ఉప సర్పంచ్ పెద్దపెద్దయ్య, విద్యా కమిటీ చైర్మన్ గంగాధర్ సేనాపతి,మహానంది శ్రీరాములు, పెద్దయ్య వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, జెసిబి రామాంజనేయులు, చంద్ర,హనుమంతు,రాము, జ్ఞాన చంద్ర మరియు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అంత్యక్రియలు పూర్తి చేసిన...

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు

**యాడికి డిసెంబర్ 21 సీమకిరణం** మండల కేంద్రంలో గత నాలుగు సంవత్సరాలుగ తమ సేవలు అందిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సంస్థ సభ్యులు గురువారం



నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం గొర్విమాను పల్లెలో అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించారు. గొర్వ మాను పల్లె గ్రామానికి చెందిన జి సుబ్బరాయుడు అనారోగ్యం కారణంగా బుధవారం సాయంత్రం మరణించడం జరిగింది. మృతుడి కుమారుడు గత కొన్ని సంవత్సరాల కిందటే మరణించడం జి సుబ్బరాయుడు అనారోగ్యంతో చనిపోవడం తో మోయడానికి ఎవరూ లేక యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ని సంప్రదించడం జరిగింది. ఫౌండేషన్ సభ్యులు బడిగించల వేణు,కావలి సుధాకర్, సాయి వరపు నాగరాజు మెటికల చెన్నయ్య, సాకరే శంకరప్ప, నిచ్చెనమెట్ల చంద్రశేఖర్ శెట్టి యాడికి నుంచి గొర్వి మాను పల్లెకు వెళ్లి అతని అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది. ఆ నలుగురు కార్యక్రమానికి తమ భుజం నిస్తూ సహకరిస్తున్న యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులను ఆ గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది.

### తుగ్గలి లో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తుగ్గలి డిసెంబర్21సీమకిరణం** మండల కేంద్రమైన తుగ్గలి,జొన్నగిరి,ముక్కెళ్ళ, పెండెకల్లు,శభాష్ పురం, రాతన,ఎర్రగుడి తో వివిధ గ్రామాలలో ముఖ్యమంత్రి వైయస్



జగన్మోహన్ రెడ్డి జన్మదినం వేడుకలు ఘనంగా జరిగింది. తుగ్గలి లో మోహన్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,ఎర్రగుడిలో నగేష్ యాదవ్,శభాష్ పురం లో హనుమంతు,ముక్కెళ్ల లో గిడ్డయ్య,జొన్నగిరి లో రఘు, పెండెకల్లు లో గోపాల్ రెడ్డి లు కేక్ ను కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న సేవలు ఎన్నటికీ మారవరానివన్నారు. అదే విధంగా పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి గ్రామాల లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వైయస్ జగన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన

# మాజీ మంత్రి పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

**పెనుకొండ డిసెంబర్ 21సీమకిరణం** పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా పెనుకొండ,సోమందేపల్లి,గోరంట్ల,పరిగి, రొద్దం,మండలాలకు స్వయంగా ఎమ్మెల్యే



శంకరనారాయణ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కార్యకర్తల నడుమ నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి సీఎం జగన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ కార్యక్రమాలలో



పాల్గొన్న పెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు మాలగుండ్ల శంకరనారాయణ, ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సోమందేపల్లి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ మండల కన్వీనర్ ఎంపీపీ భర్త వెంకటరత్నం, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి డి.సి అశోక్, వైస్ ఎంపీపీ భర్త కురుబ నారాయణ, చాలకూరు లక్ష్మీ నరసప్ప, సింగిల్ విండో చైర్మన్ కోల్లయ్య, గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఈశ్వర్,పందిపర్తి గజేంద్ర,కో ఆప్షన్ నెంబర్ రఫీక్, మండల సచివాలయ కన్వీనర్ ఇమా వలి, మండల ప్రచార కమిటీ కార్యదర్శి యూత్ నరసింహమూర్తి, డీలర్ నీరుగంటి రామాంజనేయులు, డీలర్ రమేష్ బాబు, గాజుల శ్రీకాంత్,డీలర్ బాబు, డీలర్ జవాజి రామాంజి,సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, వైసీపీ నాయకులు,కార్యకర్తలు, వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని సీఎం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ప్రజా సంక్షేమ రథసారథి సీఎం జగన్

## వైయస్సార్....ఆ పేరే రాష్ట్రంలో లక్షలాది ప్రజలకు ఒక ఎమోషన్

### రాజకీయాల్లో రావాలనుకుంటున్న యువతకు జగనన్న జీవితం స్ఫూర్తిదాయకం...ధైర్యం, పట్టుదలలో జగన్ ను మించిన నాయకులు లేరు

### పెనుకొండ నియోజకవర్గం పొగాకు రామచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా సీఎం జగన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### సీఎం పుట్టినరోజు సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన పొగాకు రామచంద్ర

**పెనుకొండ డిసెంబర్ 21 సీమకిరణం** ప్రజా సంక్షేమ రథసారథి సీఎం జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పెనుకొండ నియోజకవర్గం లోని పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం, గోరంట్ల, పరిగి మండలాల్లో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గురువారం ఉదయం సోమందేపల్లి పట్టణం జాతీయ రహదారి వై జంక్షన్ వైఎస్సార్ విగ్రహం వద్ద పొగాకు రామచంద్ర మరియు పెద్ద ఎత్తున జగనన్న అభిమానులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జగనన్న పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. తరువాత పెనుకొండ పట్టణం మడకశిర రోడ్డు నందు గల దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు రామచంద్ర మాట్లాడుతూ రాజకీయాల్లో రాణించాలనుకున్న ప్రతి ఒక్కరికి జగనన్న జీవితం స్ఫూర్తిదాయకమని, ధైర్యం, మొండి పట్టుదల, అనుకున్నది సాధించాలనే తపన, నమ్ముకున్న వారిని కాపాడుకునే తత్వం, ప్రజా సంక్షేమం కోసం ఏమి చేయడానికైనా వెనుకాడని ధీరత్వం ఈ లక్షణాలు చాలు జగనన్నను యువత రాజకీయంగా ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లడానికి అని పొగాకు రామచంద్ర తెలిపారు. వైఎస్ఆర్.. ఆ పేరు రాష్ట్రంలో లక్షల మంది ప్రజలకు ఒక ఎమోషన్ అని అటువంటి తండ్రికి జన్మించిన జగనన్న ప్రజా

పాలనలో తండ్రిని మించిన తనయుడని నిరూపించుకున్నారని తెలిపారు... రావాలి జగన్...కావాలి జగన్ అనే నినాదంతో గత ఎన్నికల్లో రాష్ట్రంలో 151 సీట్లు సాధించారని ఈ



నాలుగున్నర ఏళ్ల జగనన్న పాలనలో ప్రజలకు ఇంటి వద్దకే అన్ని పథకాలు అందాయని, సంక్షేమం ప్రతి పేదవాడికి చేరిందని వచ్చే ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో వైఎస్ఆర్సిపి ఘన విజయం సాధిస్తుందని పొగాకు రామచంద్ర వివరించారు. అనంతరం సోమందేపల్లి కేంద్రంగా జరుగుతున్న రమాకాంత్ రెడ్డి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ఫైనల్ ఆడుతున్న పెనుకొండ మరియు సోమందేపల్లి జట్లకు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం ఫైనల్ లో విన్నర్స్,మరియు రన్నర్స్ కు బహుమతులు ప్రదానాంచేసారు. బహుమతుల ప్రదానోత్సవంలో పొగాకు రామచంద్ర,సుధాకర్ రెడ్డి,బాలాజీ,అక్కులప్పా,నరసింహమూర్తి,తదితరులు

హాజరయ్యారుఈ కార్యక్రమాలలో వైఎస్ఆర్సిపి నాయకులు రమాకాంత్ రెడ్డి, గంపల రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి, సోమందేపల్లి సర్పంచ్ గంగమ్మ నరసింహమూర్తి,



సోమందేపల్లి వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, సంజీవరెడ్డి, పాలసముద్రం దిలీప్ రెడ్డి, సజ్జా రెడ్డి, ఆర్. సి రెడ్డి, యల్లారెడ్డి, పత్తికుంటపల్లి చంద్రా రెడ్డి, వెలిదడకల అశ్వత్ రెడ్డి, కల్లిగేరి గంగి రెడ్డి, పడిగి జయ సుధాకర్ రెడ్డి, గుడి పల్లి కళ్యాణ్, మీసేవ నందారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జగదీష్ రెడ్డి, రాజ్ కుమార్, ఎస్.ఎం.భాష, వాటర్ రెడ్డి, మునిమడుగు శ్రీనివాస రెడ్డి, వెంకట్ రెడ్డి, దుద్దేబండ శ్రీనివాసులు,వీరా రెడ్డి, చంద్రా రెడ్డి, కోటేష్, వెలగమాకుల పల్లి గంగప్ప, కురుబవాండ్లపల్లి లింగేష్, ఆంజనేయులు, నరసింహులు,పాలసముద్రం నాగభూషణ రెడ్డి, రొద్దం మద్దిలేటి, సురేష్, ఆంజనేయులు, నాగరాజు, చాకర్లపల్లి, సోమందేపల్లి గుడిపల్లి, చల్లాపల్లి పంచాయతీల నుండి పెద్ద ఎత్తున మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సీమకిరణం SEEMAKIRANAM TELUGU DAILY జాతీయ తెలుగు దినపత్రిక RNI APTEL / 2018/76380
శుక్రవారం 22 డిసెంబర్, 2023

### తేదేపా, జనసేన కలయిక తో విజయ వంతమైన

# యువగళం విజయోత్సవ సభ

**పులివెందుల జనసేన నేత దాసరి రవిశంకర్**

**కడప సిటి డిసెంబర్ 21సీమకిరణం:** తేదేపా, జనసేన పొత్తుల తర్వాత ఉమ్మడి ఎన్నికల శంఖారావంతో విజయ నగరం జిల్లా పోలి పల్లి వద్ద లక్షలాదిమంది కార్యకర్తలతో సభ



దద్దరిల్లిందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ నాయకులు దాసరి రవిశంకర్ తెలిపారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయోత్సవ సభ రెండు పార్టీల ఐక్యతకు అద్దం పడుతోందని చెప్పారు 2014 ఎన్నికల అనంతరం దాదాపు పదేళ్ళ తర్వాత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఒకే వేదికపైకి రావడం విశేషమన్నారు తమ రెండు పార్టీల పొత్తు రాష్ట్ర భవిష్యత్తు కు ఏవిధంగా ఉపయోగ పడుతుందో, పొత్తు ఎందుకు పెట్టుకోవాల్సి వచ్చిందో తమ అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం గా వివరించారన్నారు జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే జరిగే విధ్వంసా న్ని ప్రజలు భరించలేరని తెలిపా రన్నారు జనసేన, తేదేపా పొత్తు దీర్ఘ కాలంగా ఉంటుందని తెలిపార న్నారు రాష్ట్ర భవిష్యత్తు తనకు ముఖ్యమని చాలా ఏళ్ళ పాటు కాపాడు కొనడానికి అందరూ కలిసి కట్టుగా ఉండాలని హితవు పలికారని అన్నారు తేదేపా తో పొత్తుకు భాజాపా అధినాయకత్వం అవసరం కూడా ఉందని,ఆశీస్సులు తెలియ చేయాలని పవన్ కళ్యాణ్ అనడం కొసమెరుపు అన్నారు 2024 లో జగన్ను ఇంటికి పంపిస్తున్నామని రెండు పార్టీల ప్రభుత్వాన్ని స్థాపిస్తు న్నట్లు చెప్పారన్నారు యువత భవిష్యత్తు, మహిళల భద్రత, వ్యాపార ప్రయోజనాలు, రాష్ట్రానికి పెట్టుబడులు, ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వైకాపా ప్రభుత్వం మారాలని చెప్పడం జరిగిందన్నారు భవిష్యత్తులో అమరావతి లేదా తిరుపతి లో జరిగే భారీ బహిరంగ సభలో ఉమ్మడి మానిఫెస్టో ప్రకటిస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారని అన్నారు.

### పట్టణంలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

**ముసునూరు లో ఉన్న వైఎస్ విగ్రహానికు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే**

**కావలి డిసెంబర్ 21 సీమకిరణం** కావలి టౌన్ ముసునూరు 14 వార్డ్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళ







హారతులు , కేరళ వాయిద్యాలతో , భారీ బాణసంచాతో ఘనంగా నిర్వహించారు. 14 వార్డ్ ముసు నూరు గ్రామం నందు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, దివంగత నేత ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం పట్టణంలో వైఎస్ ఆర్సిపి నాయకులు ఏర్పాటు చేసి కేక్ కటింగ్ చేసి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు కార్యకర్తలు, అభిమానులకి కేక్ తినిపించిన కావలి శాసనసభ్యులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా కావలి శాసనసభ్యులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి 51 జన్మదిన వేడుకలు ముసునూరు నందు నిర్వహించినందుకు ఎంతో సంతోషదాయ కంగా ఉందని అలాగే ప్రజా నాయకుడు, అనేక సంక్షేమ పథకాల ద్వారా డైరెక్ట్ గా లబ్ధిదారులు అకౌంట్లో వేస్తున్న మంచి మనసున్న నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఆనాడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి "వై.యస్.ఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెడితే ,నేడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి 25,00,000 లక్షల వరకు ఆపరేషన్ కు అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు అంత మహోన్నత కార్యక్రమం జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టడం పేద బడుగు బలహీన వర్గాల లకు ఆరోగ్య పదిలంగా చేసే కార్యక్రమం చేపట్టి అందరు మన్ననలు పొందాలని చెప్పారు.అలాగే మాజీ కౌన్సిలర్ మరియు రెడ్ క్రాస్ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు ఒకేరోజు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు .సోదరులు గంధం ప్రసన్నాంజనేయులు 70 సారీ బ్లడ్ డొనేట్ చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించరు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు, వైయస్ ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేటు విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల

# అభివృద్ధికి జగన్ చేయూత

**విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేసిన వైకాపా యువ నేత గుమ్మనూరు ఈశ్వర్.. గుమ్మనూరు మహేంద్ర**

**హొలగుంద డిసెంబర్ 21 సీమకిరణం :** రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని జగన్





ప్రవేశపెట్టారని ఇందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలకు నాడు-నేడు పథకం ద్వారా కొత్త రూపురేఖలను తీర్చిదిద్దారని యువ నేత గుమ్మనూరు ఈశ్వర్ మరియు గుమ్మనూరు మహేంద్ర అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వందవాగిలి గ్రామంలోని కన్నడ మరియు తెలుగు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఆయన ప్రభుత్వం అందించే ట్యాబులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తోనే విద్యావ్యవస్థ సమూల మార్పులు చోటు చేసుకుని విధ్యార్థుల,రూపురేఖలతో పాటు వారిలో నైపుణ్యం నైపుణ్యం వెలికి తీసేందుకు దోహదపడ్డాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేసి, విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదిగేందుకు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కూడా ముఖ్యమంత్రి జగనన్న దేనిని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేశారని ఆయన చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు 1 మరియు 2, జగన్నాథం, సత్యనారాయణ, పాఠశాల హెచ్ఎంలు సుజాత,శేషాద్రి, సొసైటీ ప్రెసిడెంట్ మల్లికార్జున, ఎంపీటీసీ భర్త లక్ష్మీకాంత్ రెడ్డి, మేలగిరి,జయప్ప,నాగప్ప ఎంపీటీసీ మల్లికార్జున యువ నాయకులు మౌనేష్, గిరి,ఉదయ్, జిలానీ, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్

**కడప సిటి డిసెంబర్ 21 సీమకిరణం:** నగరంలోని పాస్టర్స్ క్రైస్తవ విశ్వాసుల మధ్య జిల్లా పరిషత్ భవనంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైటి క్రిస్మస్ ప్రోగ్రాం లో ఐఏఎస్ అధికారి నగర కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆర్డీవో మధుసూధన్, క్రిస్టియన్ మైనారిటీ అధికారులు షేక్ ఇమ్రాన్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రార్థనల ద్వారా క్రిస్మస్ ట్రీ, స్టార్ వెలిగించి, క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రారంభించారు. అనంత రం కృపా కాలనీకి చెందిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ వారు రూపొందించిన సువార్త కరపత్రా లను దైవజనులు అధికారులకు అందించారు. ఐఏఎస్ అధికారి కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ క్రీస్తు జన్మది నాన్ని మీ మధ్య జరుపుకోవడం మాకు గొప్ప భాగ్యమని, ప్రభుత్వ పాలనలో మీ ప్రోత్సాహం, మీ ప్రార్థనల వల్ల ప్రజలు క్షేమంగా ఉన్నారని అదేవిధంగా మేము కూడా మైనారిటీలో ప్రజలకు మంచి సేవలు అందించే భాగ్యం దేవుడు అను



గ్రహించాలని, యేసు క్రీస్తు ప్రేమమయుడు, దయామయుడని ఆయనను నమ్ముకున్న వారిని ఆయన ఎన్నడూ విడువడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ టౌన్ చర్చి ఫాదర్ మోహన్ బాబు, దైవజనులు యెజిఖేల్, పాస్టర్ పి.మహేష్, జిల్లా పాస్టర్స్ పెడరేషన్ అధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్, కే.దేవిడ్ రాజు, బి.యన్.జాన్, కిరణ్ పాల్ తదితర దైవ సేవకులు పాల్గొని ప్రార్థనలు చేసి వాక్య సందేశం అందించారు. అనంతరం పాస్టర్ పి.మహేష్ రూపొందించిన "మానవుని సమస్యకు దేవుని జవాబు" అనే సువార్త కరపత్రాలను అధికారులు విడుదల చేశారు. అనంతరం మైనారిటీ సిబ్బంది సి.హెచ్ దేవిడ్, సూపరిండెంట్ మధుసూదన్ శర్మ, మస్తాన్ వలీ, శ్రీను, ఉర్దూ అకాడమీ టీం వారు, మైనారిటీ అధికారులు వచ్చిన దైవ సేవకులను సేవకురాలను శాలువాలతో సన్మానించారు. క్రిస్మస్ తాత దుస్తులతో అగస్టిన్, శాంతిరాజు, దేవదూత వస్త్రాలతో పి.రోజా ధరించి అందరికి స్వీట్లు పంచుతూ అబ్బుర పరిచారు. జిల్లా లోని క్రైస్తవ విశ్వాసులు అనేక మంది పాస్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

### సమస్యల పై పోరాడేందుకు

# నేను వస్తున్నాను

**సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్**

**కడప సిటి డిసెంబర్ 20 సీమకిరణం:** నగరంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పై పోరాడేందుకు తాను వస్తున్నానని కడప అసెంబ్లీ ఎమ్ ఎల్ ఏ అభ్యర్థి సంఘ సేవకులు



సయ్యద్ సలావుద్దీన్ అన్నారు.బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ త్వరలో అన్ని వర్గాల ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలను తెలుసు కొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తానన్నారు. నగరంలో పలు వీధుల్లో రోడ్లు,డ్రైనేజీ సమస్యలు న్నాయన్నారు. ప్రభుత్వం కంది బేడలు అందిస్తామని ప్రకటించిన చాలా ప్రాంతాల్లో రేషన్ ఆపరేటర్లు ఇవ్వడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు.తాను వీధి,వీధి వాడ వాడ పాదయాత్ర చేసి గడప గడపకు సలావుద్దీన్ కార్యక్రమం చేపడతామన్నారు.నాలుగేళ్ల ముందు దేవుని కడప చెరువు కట్టను (ట్యాంక్ బండ్)గా అభివృద్ధి చేస్తా మని సీఎం శంఖుస్థాపన చేసిన విషయం అందరికి తెలిసిందేన న్నారు అయితే దాన్ని విస్మరించడం మంచి సంస్కృతి కాదన్నారు. రవీంద్రనగర్ గుర్రాల గడ్డ, లా కాలేజి నాగరాజుపేట అనుసంధాన బ్రిడ్జి నిర్మాణాలు త్వరగా చేపట్టాలన్నారు.అలాగే హజ్ హౌస్ మిగిలిన పనులు కూడా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే ఈ పనులు జరగాలని లేకుంటే అన్ని తడి ఇసుక పై గీచిన గీతలవుతాయన్నారు.ఏది ఏమైనా ఇక ప్రజాసేవయే తన జీవిత లక్ష్యమని స్పష్టం చేశారు.

### ఘనంగా జరిగిన జననేత జగనన్న జన్మదిన వేడుకలు

**విజయవాడ డిసెంబర్ 21సీమకిరణం** రాష్ట్ర ముఖ్యమంత్రి జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు 51వ డివిజన్లోని స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్



మరుపిళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి ఎమ్మెల్సీ రుహుల్ల పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి అనంతరం డివిజన్లోని శానిటేషన్ సిబ్బందికి దుస్తుల పంపిణీ చేశారు అలాగే పేద ప్రజలకు దుప్పట్లు పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు బూత్ కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగాసీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**దగదర్తి డిసెంబర్ 21 సీమకిరణం** మండల కేంద్రం దగదర్తి లో గురువారం సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు దగదర్తి ఎంపీపీ తాళ్లూరి ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దగదర్తి ఎంపీపీ ప్రసాద్ నాయుడు స్వగృహంలో ఈ కార్యక్రమం నిర్వహించి జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి అత్యంత వైభవంగా సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంక్షేమానికి సీఎం జగన్మోహన్ రెడ్డి నిరంతరం కష్టపడుతున్నారని





మనమందరం అండగా నిలిచి 2024 వ సంవత్సరంలో మరల సీఎం గా చేసుకోవాలని నాయకులకు కార్యకర్తలకు దగదర్తి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు లాప్టాప్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనం గుండెల్లో జగన్ స్థానం పదిలం

**2024లో మళ్లీ సీఎం గా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటాం: శంకర్**





**కొత్తచెరువు డిసెంబర్ 21 సీమకిరణం:** సంక్షేమ పథకాల సారధిగా, అభివృద్ధి ప్రదాతగా సీఎం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారని వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పాదయాత్ర వాల్మీకి శంకర్ అన్నారు. 2024 లో సీఎంగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించు కుంటా మన్నారు.

# ప్రగతి రథసారథి సీఎం వైఎస్ జగన్

**ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**

**విజయవాడ డిసెంబర్ 21 సీమకిరణం :** రాష్ట్రంలో దళారీ వ్యవస్థకు తావులేకుండా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వచ్ఛమైన పాలనను అందిస్తున్నారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సత్యనారాయణపురం గాయత్రీ ఫంక్షన్ హాల్ నుంచి కండ్రిక వరకు సాగిన ర్యాలీలో వైసీపీ జిల్లా అధ్యక్షులు, పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత భారీ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా "హ్యాపీ బర్త్ డే సీఎం సార్" అంటూ అభిమానులు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం వచ్చిందని మల్లాది విష్ణు అన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో కలిసి సంబరాలలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. అధికారం చేపట్టిన అనతికాలం లోనే టంగుటూరి ప్రకాశం పంతులు, నీలం సంజీవరెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి వంటి గొప్ప గొప్ప ముఖ్యమంత్రుల సరసన సీఎం వైఎస్ జగన్ చేరారని మల్లాది విష్ణు వ్యాఖ్యానించారు. ప్రజాసంకల్పయాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకోవడమే కాకుండా.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిఒక్క హామీని తూచా తప్పకుండా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు హయాంలో హామీలు అమలు చేయలేక మేనిఫెస్టోను వెబ్ సైట్ నుంచి మాయం చేసిన అసమర్థ ప్రభుత్వాన్ని చూశామన్నారు. కానీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్ల కాలంలో 99శాతం హామీలు అమలు చేసి.. ఎన్నికల మేనిఫెస్టోకు సరికొత్త నిర్వచనం ఇచ్చారని కితాబిచ్చారు. గత నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రాష్ట్ర ప్రజలకు అక్షరాల రూ. 4.71 లక్షల కోట్లు మేలు చేకూర్చారని చెప్పారు. కనుకనే మన రాష్ట్రం దేశవ్యాప్తంగా సంక్షేమాంధ్రప్రదేశ్‌గా ప్రశంసలు అందుకుంటోందన్నారు.



**అట్టర్ ఫెయిల్యూర్ కలయిక..** చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ.. కలయిక అట్టర్ ఫెయిల్యూర్ అని ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శించారు. 2014-19 మధ్య వీరి పాలనలో ఏ ఒక్క వర్గానికి మేలు చేకూరకపోగా.. కార్మికులు, కర్షకులు, మహిళలు రూ. 2 లక్షల కోట్లు నష్టపోయారని ఆరోపించారు. పైగా అధికారం కోసం తిరిగి మా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని చెప్పుకునేందుకు టీడీపీ నేతలు సిగ్గుపడాలన్నారు. అదే సంక్షేమాన్ని అధికారంలో ఉన్న గత ఐదేళ్లు ఎందుకు అమలు చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పేదల సంక్షేమాన్ని, మధ్య తరగతి ప్రజల చేయూతను పూర్తిగా విస్మరించి ఒక ముఖ్యమంత్రిగా ఆనాడు చంద్రబాబు ఘోరంగా విఫలమైతే.. నేడు పేదలకు జరుగుతున్న మంచిని అడ్డుకుంటూ ప్రధాన ప్రతిపక్ష నేతగానూ ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఈసారి ఎన్నికలలో చంద్రబాబు, పవన్ లకు డిపాజిట్లు కూడా రావని.. రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పష్టం చేశారు. అమ్మవారి ఆశీస్సులు సీఎం జగన్ పైన ఎల్లవేళలా ఉండాలని కాంక్షిస్తూ.. ర్యాలీని జయప్రదం చేసిన ప్రతిఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు.

**మా లక్ష్యం 175/175: వెల్లంపల్లి శ్రీనివాస్...** కుటుంబంలో ప్రతి వ్యక్తి ఏదో ఒక ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధి పొందేలా రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన



అందిస్తున్నారని పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. పిల్లలకు అమ్మఒడి నుంచి అవ్వాతాతలకు పింఛన్ వరకు అన్ని వయస్సుల వారికి అండగా నిలుస్తున్నారని చెప్పుకొచ్చారు. గ్రామ స్వరాజ్యం ఆకాంక్షతో సచివాలయ వ్యవస్థకు రూపకల్పన చేసి ప్రతి ఇంటి గడపకు సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్నారని చెప్పారు. ఆ పథకాలకు పేర్లు మార్చినంత మాత్రాన చంద్రబాబుకు అవకాశం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్న విషయాన్ని టీడీపీ నేతలు గ్రహించాలన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజల చల్లని దీవెనలతో 175 స్థానాలలో వైసీపీ విజయదుందుభి మ్రోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కండ్రికలో మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి గారి విగ్రహానికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, నగర మహిళ అధ్యక్షురాలు పిల్లి కృష్ణవేణి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు శర్వాణీ మూర్తి, బాలి గోవింద్, కొంగితల లక్ష్మీపతి, ఎండి షాహినా సుల్తానా, ఇసరపు దేవి, కొండాయిగుంట మల్లీశ్వరి, యరగొర్ల తిరుపతమ్మ, అలంపూర్ విజయలక్ష్మి, ఉమ్మడి రమాదేవి, మోదుగుల తిరుపతమ్మ, పెనుమత్స శిరీష సత్యం, ఉద్దంటి సునీత, కుక్కల అనిత, జానారెడ్డి, వైసీపీ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలను అతిక్రమించిన బూత్ లెవెల్ అధికారులు (BLO)లను

## వెంటనే సస్పెండ్ చేయండి : తెదేపా ఫిర్యాదు

**ధర్మవరం డిసెంబర్ 21 సీమకిరణం :** ధర్మవరం నియోజకవర్గంలో బూత్ లెవెల్ అధికారులు విచ్చలవిడిగా అధికార పార్టీకి అనుకూలంగా దొంగఓట్లు నమోదు



చేశారని,తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఓటర్ నమోదు కోసం ఆన్లైన్లో ఫామ్6 అప్లై చేస్తే వాటిని తిరస్కరించడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారని తక్షణమే ఎన్నికల కమిషన్ ఆదేశాలను ధిక్కరించిన బూత్ లెవెల్ అధికారులను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ లిఖితపూర్వకంగా ఆధారాలతో సహా ధర్మవరం నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి (%జు=ా%) గారికి తెదేపా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా ఫిర్యాదులో భాగంగా ధర్మవరం నియోజకవర్గంలో బూత్ లెవెల్ అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా విచ్చలవిడిగా దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని, అందులో భాగంగానే బూత్ నెంబర్ 237 ఇందిరమ్మ కాలనీలో గల డోర్ నెంబర్ 26/%ా%3/676 లో గత మూడు సంవత్సరాలుగా నివాస యోగ్యంగా లేని ఈ డోర్ నంబర్ లో గత అక్టోబర్ 27న పబ్లిష్ అయిన డ్రాఫ్ట్ రోల్ లో అడ్రస్ తెలియని నాలుగు దొంగ ఓట్లు సీరియల్ నెంబర్ 1111:- దంపెట్ల ప్రమిత్ కుమార్ రెడ్డి,1222:- దంపెట్ల పెద్దిరెడ్డి,1223:- దంపెట్ల సింధు,1224:- దంపెట్ల శ్రీదేవిల అడ్రస్ తెలియని వారిని ఓటరుగా బూత్ లెవెల్ అధికారి ఓటర్ లిస్టులో ఎక్కించడం జరిగిందని, తక్షణమే వీటిపై విచారణ చేసి సంబంధిత 237వ నంబర్ బూత్ లెవెల్ అధికారి అయినటువంటి %జీ%.గౌరీపతి ని సస్పెండ్ చేయాలని, అదేవిధంగా ధర్మవరం పట్టణంలో గల మారుతీనగర్, లోగల బూత్ నెంబర్ 248 డోర్ నెంబర్ 29-105-3 గత 30 సంవత్సరాలుగా ఇదే డోర్ నెంబర్ లో %ా%.మహబూబ్ బాషా నివాసం ఉండగా తన కూతురు అయినటువంటి పి .అంజుమ పేరుపై ఓటును కొత్తగా ఆన్లైన్లో నమోదు కోసం అప్లై చేయగా స్థానిక 248 వబూత్ లెవెల్ అధికారి అయినటువంటి %ా%.ముబీనాభాను అర్జీ దారురాలైన పొరాళ్ల అంజుమ స్థానికంగా నివాసం లేరని అప్లికేషన్ ను రిజెక్ట్ చేయడం జరిగిందని. పై బూత్ లెవెల్ అధికారి అయినటువంటి యస్ .ముబీనాభాను కనీసం ఫీల్డ్ వెరిఫికేషన్ చేయకుండా అప్లికేషన్ దారులు తెదేపా సానుభూతిపరులనే ఒకే ఒక ఉద్దేశంతోనే అప్లికేషన్ రిజెక్ట్ చేయడం జరిగింది. కావున ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను భేఖాతరు చేస్తూ ఇష్టానుసారం విధులు నిర్వర్తిస్తున్న పై బూత్ లెవెల్ అధికారులైన ఇద్దరినీ విచారణ జరిపి తక్షణమే తమ విధుల నుండి సస్పెండ్ చేయాలని ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి కి లిఖితపూర్వకంగా తెదేపా ఫిర్యాదు ద్వారా వినతిపత్రం అందజేయడం జరిగింది.

మంగళగిరి టిడిపి కార్యాలయంలో నారా బ్రాహ్మణి...

## జన్మదిన వేడుకలు నిర్వహించిన సామకోటి

**పుట్టపర్తి డిసెంబర్ 21 సీమకిరణం:** అమరావతి మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జవహర్ నెహ్రూ ఆధ్వర్యంలో నందమూరి వారి





రాజసం,మా యువ నాయకుడు నారా లోకేష్ బాబు అర్ధాంగి,శ్రీమతి నారా బ్రాహ్మణి జన్మదిన సందర్భంగా మంగళగిరి టిడిపి ఆఫీస్ లో ఎన్టీఆర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా గురువారం నాడు పత్రికాముఖంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ...నారా వారి చాతుర్యం కలబోసిన యువరాణి,నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న యువ మహిళ పారిశ్రామికవేత్త,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కోడలు,నందమూరి నటసింహ బాలకృష్ణ కుమార్తె,యువగలం అధిపతి మా యువ నాయకుడు నారా లోకేష్ అర్ధాంగి,శ్రీమతి నారా బ్రాహ్మణి నేటి యువతరానికి,మహిళా లోకానికి ఆదర్శమైన మీరు,భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులు మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సామకోటి ఆదినారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యాలయం ఇన్చార్జ్ హాజీ షేక్ హుస్సేన్ భాష, బీసీ సెల్ ఉపాధ్యక్షులు పార్థసారథి అమరావతి దళిత జేఏసీ పులిచిన్న,యువ నాయకుడు వర్ల వికాస్,యువ నాయకులు వల్లూరు కిరణ్, నాగరాజు ప్రకాష్ మహిళా నాయకురాలు మహిళా మణులు తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విపత్తు బాధితులకు అండగా రెడ్ క్రాస్

**కావలి డిసెంబర్ 21 సీమకిరణం** ప్రకృతి వైపరీత్యాలు, ఇతర ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ పేర్కొన్నారు. ఇటీవల వెంగళరావునగర్ జంగాల జరిగిన అగ్నిప్రమాద బాధితురాలు



దుద్దు వరలక్ష్మి కి, వారి పిల్లల కొరకు సుమారు ఐదు వేల రూపాయల విలువైన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ, అగ్నిప్రమాదంలో వరలక్ష్మి కుటుంబం కట్టుబట్టల మినహా మొత్తం కోల్పోయిందని, వారికి రెడ్ క్రాస్ జిల్లా శాఖ సమకూర్చిన తక్షణ సహాయ కిట్ ను వెంటనే అందజేయడంతో పాటు ముగ్గురు పిల్లలకు రెండు జతల రెడీమేడ్ దుస్తులు అందజేశామన్నారు. ప్రస్తుతం ఆరు మరియు పదవ తరగతి చదువుతున్న వరలక్ష్మి కుమారులకు ఐదు వేల రూపాయలు విలువచేసే పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు, జ్యామెంట్రీ బాక్సులు, పెన్నులు, స్కూల్ బ్యాగులను ప్రముఖ వైద్యులు, రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ ఆర్థిక సహకారంతో అందజేశామని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణురాలైన కుమార్తెకు తమ కళాశాలలో ఇంటర్మీడియట్ నర్సింగ్ ఒకేషనల్ కోర్స్ లో ఉచిత ప్రవేశం కల్పిస్తామని డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి పేర్కొన్నారు. ఆ కుటుంబం కుదుటపడే వరకు రెడ్ క్రాస్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ కె మాధవరెడ్డి, డాక్టర్ టి కృష్ణారావు, బి యస్ ప్రసాద్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు సర్వం సిద్ధం

### ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం

**ధర్మవరం డిసెంబర్ 21 సీమకిరణం** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈనెల 23వ తేదీ ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు సర్వం సిద్ధం చేయడం జరిగిందని ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, తెలిపారు. ఈ సందర్భంగా దాశెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... ఈనెల 23వ తేదీ శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన తెల్లవారుజామున రెండు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉత్తర ద్వార దర్శనము తదుపరి మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి రాత్రి 10 గంటల వరకు దక్షిణ ద్వారా దర్శనమును భక్తాదులకు కల్పించబడునని తెలిపారు. అదేవిధంగా జనవరి 14వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శ్రీ గోదాదేవి వాళ్ళ కళ్యాణ మహోత్సవం కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజున అత్యంత వైభవంగా ప్రత్యేక పూల అలంకరణను భక్తాదులకు ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నరు. దాతలు స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి



వెంకట్రామిరెడ్డి సహకారంతో పాలకవర్గము, దేవాలయ ఈవో వెంకటేశులు, ఆలయ అర్చకులు, సిబ్బంది నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. సేవా వాలంటీర్లుగా సత్య సాయి సేవ సమితి, వాసవి సేవా సమితి, అయ్యప్ప సేవా సమితి తో పాటు స్వచ్ఛందంగా వాలంటీర్లు కూడా రానున్నారని తెలిపారు. ఈ ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా పుష్పాలంకరణ దాతలుగా రూ.4,116 నుండి ఒక లక్ష రూపాయల వరకు అనేకమంది దాతలుగా ముందుకు రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉభయ దాతలుగా కీర్తిశేషులు ఓబులమ్మ, దాశెట్టి నారాయణస్వామి వారి కుమారులు, అంబటి నాగరాజు అంబటి శ్రీధర్లు, పుష్ప అలంకరణకు గాను ఉభయ దాతలుగా కుండా శారదమ్మ, కుండ చౌడయ్య లు ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పిస్తారని తెలిపారు. కావున భక్తాదులు ఈ ముక్కోటి ఏకాదశి వేడుకలకు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ జగ్గాబరిని, ఆలయ మేనేజర్ రామశాస్త్రి, అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు సంపర విద్యార్థులు

**పెదపూడి డిసెంబర్ 21 సీమకిరణం:** ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల్లో గల ప్రతిభ అన్వేషణలో భాగంగా భారతీయ విజ్ఞాన మండలి మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్





కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు కలిసి సంయుక్తంగా నిర్వహించిన జిల్లాస్థాయి కౌశల్ క్విజ్ పోటీలు కాకినాడ, సాలిపేట మున్సిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాల లో గురువారం నిర్వహించారు.ఈ పోటీల్లో పెదపూడి మండలం సంపర జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినిలు విశేష ప్రతిభ కనబరిచి జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకుని ఈనెల 30వ తారీఖున విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు కు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు రాకుర్తి త్రిమూర్తులు తెలియజేశారు. ఈ పోటీలలో దూళ్ళ చిన్నారి,పి.సాయిరాం తులసి, PVVSL పివివిఎస్ఎల్ తేజస్విలు పాల్గొని ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్ పోటీలకు ఎంపికయ్యారని స్కూల్ కౌశల్ క్విజ్ కోఆర్డినేటర్ పి రామకృష్ణ తెలియజేశారు.ఎంపికైన విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులను,శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను మిగిలిన ఉపాధ్యాయులను వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరావు, సర్పంచ్ అద్దంకిమాచరమ్మ జగ్గారావు, పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ సలాది విమల శ్రీనివాస్, ఎంపీటీసి ఏరు బండి శ్రీరామచంద్రమూర్తి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మట్ట రామఅయ్యన్న మరియు గ్రామస్తులు,స్కూలు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు

**రోగులకు బ్రెడ్డు,పండ్లను పంపిణీ చేసిన దివ్యాంగుల నియోజకవర్గ ప్రెసిడెంట్ రామాంజనేయులు**







**హొలగుంద డిసెంబర్21సీమకిరణం:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆలూరు పట్టణంలో దివ్యాంగుల నియోజకవర్గ ప్రెసిడెంట్ రామాంజనేయులు, చిప్పగిరి జెడ్పిటిసి విరుపాక్షి ఆదేశాలతో ఆస్పత్రిలోనే సిబ్బంది మధ్య కేకును కట్ చేసి ఆసుపత్రి సిబ్బందికి మరియు రోగులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ జగనన్నే సీఎం కావాలని, ఇందుకు రానున్న రోజులలో జరగబోయే ఎన్నికలలో సీఎంగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా రోగులకు చిన్నారులకు పండ్లు పంచిపెట్టి సీఎం జగన్మోహన్ రెడ్డి విష్ యు హ్యాపీ బర్త్డే టూ యు అంటూ జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్కే పట్టం కడదాం..

## రాష్ట్ర అభివృద్ధికి నాంది పలుకుదాం

**దివ్యాంగ విద్యార్థుల నడుమ జగన్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న వైకాపా జిల్లా కోశాధికారి కొత్తకాపు మధుసూదన్ రెడ్డి**

**హొళగుంద/ఆలూరుడిసెంబర్ 21సీమకిరణం** రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినే మళ్ళీ సీఎం గా ఎన్నుకోవాలని కోరుతూ వైకాపా జిల్లా కోశాధికారి



కొత్తకాపు మధుసూదన్ రెడ్డి ఆలూరు పట్టణంలోని స్థానిక మండల విద్యాశాఖా ధికారి కార్యాలయం వద్ద గల (భవిత) దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను దివ్యాంగ విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ముందుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరుతో ఉన్న కేకును కట్ చేసి కార్యకర్తలకు,విధ్యార్థులకు, మిఠాయిలను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కేవలం జగనన్నతోనే సాధ్యమని,ఇందుకు నిదర్శనం జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు,మరియు సంక్షేమ పథకాలేనని కొనియాడారు.అలాగే దేశం మొత్తం కూడా ఆంధ్రప్రదేశ్లో జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాపీ కొట్టే విధంగా దేశం గర్వించదగ్గ ముఖ్యమంత్రి గా ఎదిగారని అన్నారు.అందుకే త్వరలోనే జరిగే ఎన్నికల్లో మళ్ళీ సీఎం గా జగన్ను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యంగ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాలో ఆంధ్రావాసి వన్ మ్యాన్ షో...!

**సరిహద్దులలో మూతబడిన ర్యాంపులే తన టార్గెట్**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రత్యేక ప్రతినిధి డిసెంబర్ 21 సీమకిరణం** భద్రాచలం శివారు ప్రాంతంలో ఉన్నటువంటి తెలంగాణకు సంబంధించిన కొల్లుగూడెం గ్రామంలో మూతపడి



ఉన్నటువంటి ఇసుక ర్యాంపు లో కి ఎటు వంటి అనుమతులు లేకుండా వెళ్లి రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా ఇసుకను కొల్లగొడుతూ. నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తూ ఒక ట్రిప్ ఇసుకను 3000నుంచి4000 వేల రూపాయలకు విక్రయిస్తు తన జేబులను నింపుకుంటున్నాడు. లైసెన్స్ లేని మైనర్ డ్రైవర్లతో ఎటువంటి నెంబర ప్లేట్లు లేనటువంటి వాహనాలతో అతివేగంగా తన గమ్య స్థానం కి చేరుకునే క్రమంలో ప్రజలను భయభ్రాంతుల గురిచేస్తూ రోడ్డు దాటుతున్నటువంటి మూగజీవాలను హింసిస్తూ ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఆంధ్రవాసి.! ఈ దోపిడీ వలన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఆదాయానికి గండి పడుతుంది. తన వలన రాత్రి పగలు ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు రాంపుల్లో సరిహద్దులలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేయాలని చెక్ పోస్ట్ లలో సంబంధించిన అధికారులను ఉంచవలసిందిగా ప్రజలు అధికారులను జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ధర్మవరం డిసెంబర్ 21 సీమకిరణం :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన యువ నాయకుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. 2011, మార్చి 11న జగన్ మోహన్ రెడ్డి తూర్పు గోదావరి జిల్లాలోని జగ్గంపేటలో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ( వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ) ని స్థాపించాడు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కడప లోక్ సభ నియోజకవర్గం నుంచి ఉప ఎన్నికను ఎదుర్కొని 5,45,043 ఓట్ల ఆధిక్యతతో రెడ్డి గెలుపొందాడు. మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. 2019 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో 175 శాసన సభ స్థానాలకుగాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 151 స్థానాలు రికార్డు స్థాయిలో గెలిచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యాడు. 2019 సాధారణ ఎన్నికల్లో ఆయనే ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక మెజారిటీ (90000) సాధించిన శాసన సభ్యుడు. ఆ పార్టీ 25 లోకసభ స్థానాలకు గాను 22 స్థానాలను గెలుచుకుంది. 2019 మే 30న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాడు. జగనన్న అమ్మ ఒడి, నవరత్నాలు వంటి అనేక సంక్షేమ పథకాలతో అతను ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందాడు. జగనన్న అమ్మ ఒడి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తల్లులు లేదా సంరక్షకులకు, వారి పిల్లలను చదివించడానికి ఆర్థిక సహాయం అందిస్తుంది. నవరత్నాలు అనేది రైతులు, మహిళలు, వైద్యం మరియు ఆరోగ్యం, విద్య మరియు ప్రత్యేక హోదా వంటి తొమ్మిది సంక్షేమ పథకాల సమాహారం అని పేర్కొన్నారు. ప్రజలకు పాలనను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు, గ్రామ సచివాలయం వ్యవస్థను సీఎం జగన్ ప్రారంభించారు. ఇది అన్ని ప్రభుత్వ శాఖల సేవలు, సంక్షేమ సేవలను ఒకే చోట



అందుబాటులో ఉంచడం ద్వారా పరిపాలనను వికేంద్రీకరించడానికి భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయబడిన స్థానిక ప్రభుత్వం కల్పించిన సౌకర్యం. భారతదేశంలో ఇటువంటి కార్యక్రమాన్ని ప్రారంభించిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మాజీ వైస్ చైర్మన్ చందమూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు సేవలను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ వాలంటీర్లను నియమించింది. గ్రామ వాలంటీరు వ్యవస్థ' అనే ప్రభుత్వ ప్రధాన కార్యక్రమం స్వచ్ఛంద సేవకుల ద్వారా ప్రజల ఇంటి వద్దకు ప్రభుత్వ సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రజల ఇంటి వద్దకే పాలనా సేవలను అందించడం దీని లక్ష్యం. 72 గంటల్లో ప్రజలకు పాలన అందించేందుకు ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసారు. ప్రభుత్వం, రాష్ట్ర ప్రజల మధ్య వాలంటీర్లను వారధిగా చేయడం ద్వారా ఈ గ్రామ సచివాలయాలు కూడా 2019 అక్టోబర్ 2 నుండి ప్రారంభించారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి గ్రామంలో 50 కుటుంబాలను సంక్షేమ పథకాలను ఇళ్ళకు చేరవేసే భాధ్యతను తీసుకుంటారు. ప్రతి వాలంటీర్కు గుర్తింపు కార్డులు ఇవ్వబడతాయి. వారికి నెలకు రూ.5000 భత్యం ఇస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్ జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో భారీ స్థాయిగా వైసిపి పార్టీకి ఓట్లు వేసి గెలిపించుకొని మళ్లీ సీఎం గా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందంటూ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, గృహసారథులు, వాలంటీర్లు, వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరతలు పాల్గొన్నారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380



# ఘనంగా సియం జగనన్న జన్మదిన వేడుకలు

### మండల నాయకుల సమక్షంలో జగనన్న బర్త్ డే కేకు కటింగ్

**కోసిగి, డిసెంబర్ 21, (సీమకిరణం న్యూస్) :** మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మండల ఇంచార్జ్ మురళీ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రములో కోసిగి వైయస్సార్ సర్కిల్ నందు సోషల్ మీడియా వారియర్స్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్ర సంక్షేమ రథసారధి, సియం జగనన్న 51వ జన్మదిన వేడుకలు మండల నాయకుల మధ్యన ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ అంజినేయ స్వామి విగ్రహం,వాల్మీకి మహర్షి విగ్రహం,దివంగతముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం మరియు సియం జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం టార్చ్ బేరర్ 2024లో ముఖ్యమంత్రిగా మళ్లీ ప్రమాణం చేయబోతున్న జగన్మోహన్ రెడ్డి 10కేజిల బర్త్ డే కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అలాగే గ్రామ సచివాలయం 2 నందు సిబ్బంది,వాలింటర్లు ఏర్పాటు చేసిన జగనన్న బర్త్ డే కేకును కట్ చేశారు. ఈకార్యక్రమంలో యంపీపీ ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నరసింహులు,మంగమ్మ, యన్ నాగరాజు,జగదీష్ స్వామి, మాణిక్యరాజు,పౌఖత్ అలీ,బుళ్ళినరసింహులు,హెూళగుంద కోసిగయ్య,కాంట్రాక్టు నాగరాజు, సోఫీ,చింతకుంట ఈరన్న,లంకారెడ్డి, కొరివి నాగరాజు,గానుగ వీరాస్వామి, ప్రవీణ్ కుమార్,నేలకోసిగి లక్ష్మన్న,శివారెడ్డి,ఐరనగల్లురామాంజి,సోషల్ మీడియా వారియర్స్ లోకరెడ్డి, సునందరాజు,యూసుఫ్,వాలింటర్లు తదితరులు పాల్గొన్నారు.



### 2024లోనూ సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని

# గెలిపించు కుందాం

### సీఎం జన్మదిన వేడుకల్లో వైసీపీ నాయకులు పిలుపు







**కర్నూలు ప్రతినిధి, డిసెంబర్ 21, (సీమకిరణం న్యూస్) :** 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా అందరం కలిసికట్టుగా పనిచేసి మరోమారు ముఖ్యమంత్రి పదవిలో జగన్మోహన్ రెడ్డిని కూర్చోబెట్టుకు న్నామని రాజా విష్ణువర్ధన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురు వారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేడుకలు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులు గా మేయర్ బి ఎల్లా రామయ్య, కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ తో పాటు నగర నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు. ముందుగా ఏర్పాటుచేసిన భారీ కేక్ ను కట్ చేసి..సీఎం జగన్‌కు వినపడేంతలా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు. అంతకు ముందు దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

# ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బీజేపీ

### పార్లమెంట్ భద్రత వైఫల్యంపై ప్రశ్నించిన విపక్ష 141 ఎంపీ లను బహిష్కారించడం తగదు

### బీజేపీ నియంతృత్వ వైఖరికి నిదర్శనం

### భద్రత వైఫల్యం పై బాద్యత వహిస్తు కేంద్ర హెూం మంత్రి రాజనామా చేయాలి

### ఆగంతకులకు పాసులు ఇచ్చిన మైసూర్ బీజేపీ ఎంపిపై తక్షణమే చర్య తీసుకోవాలి

### యస్ డి పి ఐ జిల్లా కార్యదర్శి వకీల్ అహ్మద్









**కర్నూలు టౌన్, డిసెంబర్ 21, (సీమకిరణం న్యూస్) :** భద్రత వైఫల్యంపై బాధ్యత వహిస్తు కేంద్ర హెూం మంత్రి తక్షణమే రాజనామా చేయాలని యస్ డి పి ఐ జిల్లా కార్యదర్శి వకీల్ అహ్మద్ డిమాండ్ చేశారు. స్థానిక నగర కమిటి ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదట నిర్వహించిన ధర్నా చేశారు. జిల్లా కమిటి సభ్యులు చాంద్ బాషా విరసం నేత పిణకాపాణి, కాంగ్రెస్ నాయకులు మాలిక్ మాట్లాడుతూ విపక్ష కూటు ఎంపీలను సస్పెండ్ చేయడం బీజేపీ నియంతృత్వ పాలనకు నిదర్శనమన్నారు. తక్షణమే విపక్ష సభ్యుల సస్పెండ్ ను ఉపసంహరించి, ఘటనకు కారకులైన అగంతకులకు పాసులు ఇచ్చిన బీజేపీ ఎంపీని డిస్మిస్ చేయాలని పట్టుబట్టారు. ధర్నాలో యస్ డి పి ఐ నగర అధ్యక్షుడు అష్పాక్ హుసేన్, సభ్యులు జలీల్ ఇంతియాజ్ ఖాదర్ భాష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్ వాడీల పోరాటని ఎస్ డి పి ఐ పూర్తి మద్దతు





**కర్నూలు టౌన్, డిసెంబర్ 21, (సీమకిరణం న్యూస్):** అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్ లను తక్షణమే పరిష్కరించాలని ఎస్ డి పి ఐ జిల్లా కమిటి సభ్యులు చాంద్ బాష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26లతో పాటు, ఇతరత్రా డిమాండ్లను పూర్తి చేయాలని గత 9 రోజులుగా రాష్ట్ర వ్యాప్తం గా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న నిరసనకు ఎస్ డి పి ఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన శిభిరం వద్దకు అంగన్ వాడిల పోరాటాని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్ మావియా, కార్యదరి ఖదర్ బాషా, ఎస్ డి పి ఐ నగర అధ్యక్షుడు అప్పాక్ హుసేన్, సభ్యుల ఇంతియాజ్, నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సారథి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

### నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్...చిప్పగిరి అంబేద్కర్ కూడలిలో వైయస్ జన్మదిన వేడుకలు...ఫ్లెక్సీలతో తెరపైకి జూటూరు కుటుంబం

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 21 సీమకిరణం** సంక్షేమ పథకాల సారథి,రాష్ట్రంలో నిరుపేద కుటుంబంలో వెలుగులు నింపుతూ,వారి అభివృద్ధి ద్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పాలనను కొనసాగిస్తున్నామని దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ,ఎంపీపీ జూటూరు హేమలత, మండల వైసీపీ కన్వీనర్ జూటూరు మారయ్య తెలిపారు. గురు వారం మండల కేంద్రమైన చిప్పగిరి లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలను వైసిపి మండల అధ్యక్షుడు జూటూరు మారయ్య ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు జగన్ ఫ్లెక్సీలు చేత పట్టుకొని జగన్ నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలు చేస్తూ కేకు కట్ ఘనంగా నిర్వహించారు. ఉన్నట్టుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటో, మండల కన్వీనర్ జూటూరు మారయ్య ఫోటో, ఎంపీపీ జూటూరు హేమలత ఫోటో ఉన్న ఫ్లెక్సీలు దర్శనం ఇవ్వడంతో ఆలూరు నియోజకవర్గంలో రాజకీయ పరిమాణాలు తారుమారు అవుతున్నాయని జూటూరు కుటుంబం ఫ్లెక్సీ ప్లేకర్లతో తెరపైకి ఎన్నికల వేళల్లో బయటపడటం అక్కడున్న రాజకీయ పలువురు నాయకులు దీన్నిబట్టి ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నుండి జూటూరు కుటుంబం కూడా టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తుందని అక్కడున్న వారు చర్చించుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి గుమ్మనూరు జయరాం నాయకత్వంలో వైయస్సార్ సిపి పార్టీకి కార్యకర్తలు అందరూ, సైనికులుగా పని చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో గెలిపించుకుం టామన్నారు. వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గుమ్మనూరు జయరాం అభిమానులు, జై జగన్ జై జై జగన్, జై జై జయరాం జై జై జయరాం, ఆలూరు నియోజకవర్గం గుమ్మనూరు అడ్డా అంటూ నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని ఆస్పరి మండలంలో అంబేద్కర్ కూడలి నుండి మంత్రి తనయుడు ఈశ్వర్ అధ్యక్షతన భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ నిరంజన్ ప్రసాదు, వైస్ ఎంపిపి నరసింహులు సర్పంచ్లు నీలకంఠ,గోవిందరాజులు, భీమా ఎంపీటీసీలు భీమ లింగ, సుంకన్న,బూత్ కన్వీనర్ రాజన్న నాయకులు ప్రకాష్ రెడ్డి,ధనుంజయ్య,లాలూ స్వామి, ధర్మేంద్ర,లింగన్న, సేకన్న, శ్రీధర్, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.





### రిలయన్స్ ఫౌండేషన్ (ఆర్డీప్) సంస్థల ఆధ్వర్యంలో

# పౌష్టిక దాన పంపిణి కార్యక్రమం

**హెూళగుంద డిసెంబర్ 21సీమకిరణం:** హెూళగుంద మండల పరిధిలోని నేరనికి గ్రామం లో రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డీప్ సంస్థల ఆధ్వర్యంలో మేకలు, గొర్రెల జీవాల పిల్లలకు దాన పంపిణిని ఆ సంస్థ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలొ ఆర్డిప్ సంస్థ ప్రతినిధి నాగరాజు మాట్లాడుతూ మన దేశం వ్యవసాయం తో పాటు జీవనోపాధి కొరకు గొర్రెలు మేకలు పెంచుకోవడం లో కూడ అభివృద్ధి సాదించాలని తద్వారా మన యొక్క జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని వీటిని గ్రామస్థాయిలోని రైతులు ఆలోచించాలని కోరారు. అదేవిదంగా ప్రస్తుతం మేకలకు గొర్రెలకు మేత కొరత ఉన్నందున కరువు పరిస్థితులు వలన రోగ నిరోధక శక్తి తగ్గి,పాల ఉత్పత్తి తగ్గుతుందనీ, అదేవిధంగా సీజనల్ వ్యాధులు వస్తాయనీ,వాటి నుండి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.పరిస్థితు లను దృష్టిలో ఉంచుకోని ముందు గానే రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్థిప్ సంస్థ అవగాహనా మరియు శిక్షణలు ఏర్పాటు చేసి మెళకువలు,జాగ్రత్తలు తెలియజేస్తున్నామన్నారు. రోగ నిరోధక శక్తి పెంచాలనే ఉద్దేశంతో వాళ్లకి ఉచితంగా దాన పంపిణీ చేశామన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్థిప్ సంస్థ నాగరాజు తెలిపారు గ్రామ పశు సంరక్షణ సహాయకుడు మడివాలప్ప మాట్లాడుతూ రైతులకు పోషణ విలువలు కూడిన దాన ఉచితంగ ఈ సీజన్లో చాలా అవసరము ప్రాముఖ్యము కూడా అని కొనియాడారు. నాగరాజు గారు ముగింపులో రైతులు పంటలలో పశువులలో చిన్న జీవాలలో సలహాలు సూచనల కొరకు రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ 18004198800 నెంబర్ ని సంప్రదించాలనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ వెటర్నరీ సహాయకులు మడివాలప్ప, సోమన్న, ఆర్థిప్ నాగరాజు, మరి మల్ల, రవి, మల్లికార్జున రైతులు పాల్గొనడం జరిగింది.



# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ సృష్టికర్త

### రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి 51 జన్మదిన శుభాకాంక్షలు

### తిరుపతి జిల్లా బిసి పాల ఏకిరి అధ్యక్షుడు నాగచంగమ నాయుడు



**చిన్న గొట్టిగల్లు డిసెంబర్ 20 సీమకిరణం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తిరుపతి జిల్లా. చిన్న గొట్టిగల్ల మండలం చిట్టే చర్ల పంచాయతీకి చెందిన పాల ఏకిరి బీసీ సంఘం అధ్యక్షుడు నాగచంగమ నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ సృష్టికర్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు . అంతేకాకుండా పార్టీ నాయకులకు కార్యకర్తలకు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన గురువారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశి పెట్టి ప్రజలకు అండగా నిలిచారన్నారు .అంతే కాకుండా ప్రజలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పిస్తూ మహిళ పక్షపాతిగా నిలిచారన్నారు. అంతేకాకుండా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి వెన్నుతన్నుగా నిలిచారన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు జగనన్న గృహాలు మంజూరు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు అంతేకాకుండా జనవరి కి అవ్వ తాతల చిరునవ్వుల కోసం 3000 పెన్షన్ ఇస్తున్నట్లు జిల్లా బిసి పాల ఏకిరి సంఘం అధ్యక్షుడు నాగచంగమ నాయుడు తెలిపారు.

### ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ పై దాడి చేసిన మంత్రి గుమ్మనూరు అనుచరులను

# వెంటనే అరెస్ట్ చేయాలి

### ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

**కర్నూలు టౌన్, డిసెంబర్ 21, (సీమకిరణం న్యూస్) :** ఆస్పరి మండల ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ శివ కేశవ్ పై దాడి చేసిన మంత్రి అనుచరులను, దాడిని ప్రోత్సహించిన మంత్రి గుమ్మనూరు జయరాం, కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్, తమ్ముళ్లు గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు శ్రీనివాసులపై వెంటనే హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు శివకుమార్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర డిమాండ్ చేశారు.గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆస్పరి అంబేద్కర్ సర్కిల్ నందు గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు ఈశ్వర్, సోదరులు ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ, దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు సహా మంత్రి అనుచరులు సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత చిప్పగిరి జడ్పీటీసీ విరూపాక్షి స్థానికంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లను మంత్రి అనుచరులు చించి వేయడం జరిగిందని, ఈ విషయాన్ని ఆస్పరి ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జె.శివకేశవ సహా ఇతర పత్రిక, మీడియా విలేకరులు ఫోటోలు, వీడియోలు తీసుకున్నారని అన్నారు. అయితే గమనించిన మంత్రి జయరాం తనయుడు, తమ్ముళ్లు సమక్షంలో ఆయన అనుచరులు ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ శివ కేశవ్ పై మూకుమ్మడిగా దాడి చేశారన్నారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డారన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఫోటోలు తీస్తున్న విలేఖరిపై దాడి చేసి కొట్టిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలోనూ సూర్య ,ప్రజాశక్తి జర్నలిస్టుల పై గుమ్మనూరు అనుచరులు దాడి చేశారని ఇప్పటికి పలుమార్లు ఆలూరు,ఆస్పరి ,కేంద్రాల్లో ముక్యంగా గుమ్మనూరు నియోజకవర్గంలో దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు.తక్షణమే చర్యలుతీసుకోకుంటే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామన్నారు.

## విలేఖరి పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

### ఆలూరు ఏపీయూడబ్ల్యూజే మండల సమితి డిమాండ్

**హెూలగుంద డిసెంబర్ 21 సీమకిరణం:** ఆస్పరి ఆంధ్రజ్యోతి విలేఖరి శివకేశవ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ ఆలూరు ఏపీయూడబ్ల్యూజే తాలూకా సమితి సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పిం చారు. అంతకుముందు అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపే విలేకరులపై దాడులను వెంటనే ఖండించాలని కోరారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్ కుమార్ మాట్లాడుతూ ఆస్పరి ఆంధ్రజ్యోతి విలేకరి శివకేశవ పైన అమానుషంగా దాడి చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, మున్ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం తమకు భద్రతను కల్పిస్తూ విలేకరుల చట్టాన్ని పొగడ్బందీగా చేయాలని డిమాండ్ చేశారు.విధి నిర్వహణలో భాగంగా ఫోటోలు తీస్తున్న విలేకరిపై దాడి చేసి కొట్టిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్, నాయకులు సూరి,గోపాల్,సోమ,విరుపాక్షి, మహబూబ్ బాషా, డానియల్ ,కన్నా, ఆనంద్,అంజి,హాలహర్వి నాగరాజు,99%జ% నాగరాజు, ఈనాడు స్వామి,తదితరులు పాల్గొన్నారు.



# రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగిన పాదయాత్ర

### వంగలపూడి గ్రామంలో రెండవ రోజుకు చేరుకున్న జనం కోసం జనసేన...యువజన నాయకులు తోట పవన్ కుమార్

**తూర్పుగోదావరి/ సీతానగరం డిసెంబర్ 21 సీమకిరణం:** వంగలపూడి గ్రామంలో యువజన నాయకులు తోట పవన్ కుమార్ రెండవ రోజుకు చేరుకున్న జనం కోసం జనసేన మహా పాదయాత్ర రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగిన మహా పాదయాత్రలో త్రిముఖ వ్యూహంతో స్పీడ్ పెంచిన బత్తుల బలరామకృష్ణ అల్లుడు తోట పవన్ కుమార్ పాదయాత్రలో ఆయనపై జనం పూల వర్షం కురిపిస్తూ హారతులు పడుతున్న తీరు చూస్తుంటే కన్నుల పండుగ అనిపించకమానదు ప్రజల మనసు గెలిచేందుకు నిజాయితీయే నా పెట్టుబడి – ఉంటాను ప్రజలకు కట్టుబడి ఉంటామని అనే నినాదంతో రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ ,వారి నాయకత్వంలో రాజానగరం, కోరుకొండ, సీతానగరం, మూడు మండలాల్లో వారి కుటుంబ సభ్యులు జనసేన మహా పాదయాత్రలో పాల్గొన్నారని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాపాదయాత్ర వంగలపూడి గ్రామంలో ప్రజలు ఇంటిల్లిపాది అడుగడుగున బ్రహ్మరథం పడుతు స్వాగతించి తీరుతో బత్తుల విజయం కళ్ళ ముందు ఆవిష్కృతమైంది. కుల మత బేధం లేకుండా ముఖ్యంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అధికార పార్టీ చేస్తున్న దుర్మార్గాలను స్థానిక ఎమ్మెల్యే తీరును ప్రజలు దుయ్యబడుతుంటే వారికి అండగా జనసేన పార్టీ ఉంటామని మాట ఇస్తూ ప్రజలను ఆత్మీయంగా పలకరించే తీరు చూస్తుంటే పవన్ కళ్యాణ్ ఆశయాలను ఆదర్శాలను పార్టీ సిద్ధాంతాలను వాస్తవ రూపంలో జనం ముందుంచినట్లయిందని తోట పవన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీరమహిళలు,జనసేన నాయకులు కార్యకర్తలు మహాపాదయాత్రలో పాల్గొన్నారు.



Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at Rayalaseema Printers , D.NO.70/108-18-32, Old Kallur, Kurnool. Andhra Pradesh. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830.website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com